ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnol,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 01 సంచిక -294 పేజీలు - 08 వెల - 06/- ఆదివారం 26 జనవరి 2025

# ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం

### రక్షణ, వాణిజ్య రంగాల్లో పరస్పరం మేలుకోసం యత్నం

### భారత్ , ఇండోనేసియా మధ్య పలు ఒప్పందాలు



**న్యూఢిల్లీ, జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్)** ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని భారత్ , ఇండోనేసియా నిర్ణయించాయి. ముఖ్యంగా రక్షణ ఉత్పత్తుల తయారీ, వాణిజ్య రంగాల్లో పరస్పరం మేలు జరిగేలా ముందుకు వెళ్లేందుకు అంగీకరించాయి. ఈ మేరకు ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో, ప్రధాని మోదీ మధ్య జరిగిన సమావేశంలో ఒప్పందం కుదిరింది. సుబియాంతో మూడు రోజుల భారత్ పర్యటనకు వచ్చిన సంగతి తెలిసిందే. ఆదివారం ఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో జరగనున్న రిపబ్లిక్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. మిగతాది 2లో...

## భారత గణతంత్ర దినోత్సవ వేళ పద్మ పురస్కారాలు

### కళల రంగంలో బాలకృష్ణను వరించిన పద్మభూషణ్
### ప్రజావ్యవహారాల్లో మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ



**న్యూఢిల్లీ, జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్)** భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం శనివారం పద్మ పురస్కారాలను ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ప్రతిష్టాత్మక అవార్డులకు కేంద్రం ఎంపిక చేసింది. అవార్డులకు ఎంపికైన వారిలో ఒకరు విదేశీయులు ఉన్నారు. బ్రెజిల్‌కు చెందిన వేదాంత గురు జోనస్ మాశెట్టి, కువైట్‌కు చెందిన షేకా ఏజే అల్ సబాహ్, నేపాల్‌కు చెందిన నరేన్ గురుంగ్ సైతం పద్మశ్రీ అవార్డుకు ఎంపికయ్యారు. పద్మ అవార్డులను పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ అనే మూడు కేటగిరిల్లో కేంద్రం అందిస్తుంది. మిగతాది 2లో...

## ఈ రిపబ్లిక్ డే మనకు మరింత ప్రత్యేకం


2లో

: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతిని ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి

రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతుందన్న ద్రౌపది ముర్ము

ఇది దేశం మొత్తం గర్వించదగ్గ సందర్భమని వ్యాఖ్య

భారత్ అంతర్జాతీయంగా నాయకత్వం వహించేలా ఎదగడం గర్వకారణమన్న రాష్ట్రపతి

# విధ్వంసం నుంచి అబివృద్ధి వైపు అడుగులు



- పునర్నిర్మాణం దిశగా ఎపి పరుగులు
- అన్ని రంగాల్లో మళ్లీ నిలబెట్టే ప్రయత్నం
- దావోస్‌లో ఎంవోయూలతోనే పెట్టుబడులు రావు
- మనకున్న నెట్‌వర్క్ మేరకు కృషి చేయాల్సిందే
- హైదరాబాద్‌లు అలాగే అభివృద్ది చేశా
- బిపిసిఎల్ రిఫైనరీ, జిందాల్ వంటి పరిశ్రమల రాక
- విధ్వంసం చేసిన వారే ఇవాళ ఏదేదో మాట్లాడుతున్నారు
- విజయసాయి రాజీనామా ఆ పార్టీ అంతర్గత వ్యవహారం
- మీడియా సమావేశంలో సిఎం చంద్రబాబు వివరణ

**అమరావతి, జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్)** ఎపి పునర్నిర్మాణం కోసం అహర్నిశలు కష్టపడుతున్నామని సిఎం చంద్రబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధి మళ్లీ మొదలయ్యిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. మిగతాది 2లో...



## చంద్రబాబు బృందానికి దారి ఖర్చులు కూడా రాలేదు : రోజా

### హింసాత్మక ఘటనలతో పెట్టుబడులకు వెనుకంజ

**అమరావతి, జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్)** దావోస్ పర్యటన చేసిన చంద్రబాబు బృందానికి దారి ఖర్చులు కూడా దండగే అయ్యాయంటూ వైసీపీ నాయకురాలు ఆర్కే రోజా ఎద్దేవా చేశారు.. మిగతాది 2లో...

## జాతీయ ఓటర్ల దినోత్సవం పలువురు కలెక్టర్లకు అవార్డులు



8లో

## రాజ్యసభకు విజయసాయి రాజీనామా ఆమోదించిన చైర్మన్ జగదీప్ ధన్కడ్


2లో

## విజయసాయిరెడ్డిపై నిప్పులు చెరిగిన షర్మిల

### రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయి రాజీనామా
### తన కుటుంబంపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడారంటూ షర్మిల ఫైర్
### నాయకుడిగా జగన్ ఓడిపోయారని విమర్శ



**అమరావతి, జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్)** రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేయడంతో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఇదే సమయంలో ఆయనపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తన కుటుంబం, తన పిల్లలపై విజయసాయిరెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడారని మండిపడ్డారు. “జగన్ ఏ పని ఆదేశిస్తే...ఆ పని చేయడం..ఎవరిని తిట్టమంటే వాళ్ళను తిట్టడం విజయసాయిరెడ్డి పని. రాజకీయంగా కాదు.. వ్యక్తిగతంగా కూడా.. మిగతాది 2లో...

# ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం

(మొదటి పేజి తరువాయి)

శనివారం సమావేశం ముగిసిన అనంతరం ఇరుదేశాల నేతలు మీడియాతో మాట్లాడారు. భారత్‌కు ఇండోనేసియా కీలక భాగస్వామి అని మోదీ వ్యాఖ్యానించారు. 10 సభ్యదేశాలు కలిగిన ఆసియాన్‌తో పాటు ఇండో పసిఫిక్ కూటమిలో ఇండోనేసియాకు భారత్ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా సంబంధాలను నెరపేందుకు ఇరుదేశాలు అంగీకరించినట్లు తెలిపారు. ద్వైపాక్షిక విధానాలకు సంబంధించి వివిధ అంశాలపై చర్చించినట్లు మోదీ వెల్లడించారు. రక్షణ ఉత్పత్తుల తయారీ రంగంలో భారత్, ఇండోనేసియా కలిసి పని చేయబోతున్నట్లు చెప్పారు. ఇండో పసిఫిక్ ప్రాంతంలో చైనానౌకల సంచారం పెరుగుతున్న నేపథ్యంలో సముద్ర రక్షణను బలోపేతం చేసే దిశగా ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందం జరిగింది. కృత్రిమమేధ, ఇంటర్నెట్, డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పనపై ఇరుదేశాలు పరస్పర సహకార ఒప్పందం కుదుర్చుకున్నాయి. ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపర్చుకునేందుకు ఇండోనేసియా కూడా సిద్ధంగా ఉందని ఆ దేశ అధ్యక్షుడు సుబియాంతో అన్నారు. ఫిన్‌టెక్, ఏఐ, ఐవోటీ, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్టక్చర్ వంటి రంగాల్లో సహకారాన్ని మరింత పెంపొందించుకోవాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

# ఈ రిపబ్లిక్ డే మనకు మరింతప్రత్యేకం

**: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ రిపబ్లిక్ డే మనకు మరింత ప్రత్యేకమని అన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతుందని, ఇది దేశం మొత్తం గర్వించదగ్గ సందర్భమని రాష్ట్రపతి పేర్కొన్నారు. భరతమాత విముక్తి కోసం త్యాగం చేసిన వారిని స్మరించుకోవాలన్నారు. ఈ ఏడాది బిర్సా ముండా 150వ జయంతిని జరుపుకున్నామని, వెలుగులోకి రాని మరికొందరు ధైర్యవంతులను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలను మార్చుకున్నామని, ఈ ఏడాది కొత్త చట్టాలను రూపొందించి అమల్లోకి తెచ్చామని రాష్ట్రపతి తెలిపారు. మన లక్ష్యాల దిశగా నిజమైన ప్రయాణం సాగుతుందన్నారు. ఇక భారత్ అంతర్జాతీయంగా నాయకత్వం వహించేలా ఎదగడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు.

# విజయసాయిరెడ్డిపై నిప్పులు చెరిగిన షర్మిల

నా బిడ్డల విషయంలో అబద్ధాలు చెప్పిన వ్యక్తి సాయి రెడ్డి. ఈ అబద్ధాలు జగన్ చెప్తే విజయసాయి రెడ్డి చెప్పారు" అని ఆమె పేర్కొన్నారు."జగన్‌ను విజయసాయిరెడ్డి వదిలేశారు అంటే ఎందుకు? సన్నిహితులు ఒక్కొక్కరుగా ఎందుకు వెళుతున్నారు? ప్రాణం పెట్టిన వాళ్లు ఎందుకు జగన్‌ను వీడుతున్నారు? జగన్ నాయకుడుగా విశ్వసనీయత కోల్పోయారు. నాయకుడుగా ప్రజలను, నమ్ముకున్న వాళ్లను మోసం చేశారు. నా అనుకున్న వాళ్లను కాపాడుకోలేక పోతున్నాడు" అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విరుచుకుపడ్డారు.విజయసాయిరెడ్డి వైసీపీని వీడటం చిన్న విషయం కాదని షర్మిల అన్నారు. వీసా రెడ్డి వంటి నాయకులే జగన్ ను వదిలేస్తున్నారంటే... పరిస్థితిని అర్థం చేసుకోవచ్చని చెప్పారు. నాయకుడిగా జగన్ ఓడిపోయారని అన్నారు. విశ్వసనీయతను కోల్పోయిన నాయకుడు జగన్ అని అన్నారు. ఇక వైఎస్ జగన్ ను బీజేపీకి దత్త పుత్రుడిగా షర్మిల అభివర్ణించారు. జగన్ తనను తాను కాపాడుకోవడానికి విజయసాయిరెడ్డిని బీజేపీకి పంపాడు అని చెప్పుకొచ్చారు. ఇన్నాళ్లు విజయసాయిరెడ్డిని పక్కన పెట్టుకొని బీజేపీకి అనుకూలంగా ఉన్నాడు. జగన్ విశ్వసనీయత కోల్పోయాడు కాబట్టే విజయసాయి రెడ్డి వెళ్లిపోయాడు అని షర్మిల ఆరోపించారు. "విజయసాయిరెడ్డి బయటకు వచ్చాడు.. నిజాలు చెప్పాలి. మీరు చెప్పినవన్నీ అబద్ధాలు అని మీకు తెలుసు. వివేకా హత్య విషయంలో నిజం చెప్పినందుకు సంతోషం. మిగిలిన విషయాలు కూడా బయట పెట్టండి" అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కోరారు.

## భారత గణతంత్ర దినోత్సవ వేళ

# పద్మ పురస్కారాలు

(మొదటి పేజి తరువాయి)

కళలు, సమాజ సేవ, ప్రజా సంబంధాలు, సైన్స్ అండ్ ఇంజినీరింగ్, వాణిజ్యం, వైద్యం, సాహిత్యం, విద్య, క్రీడలతో పాటు వివిధ రంగాల్లో అత్యుత్తమ సేవలు అందించిన వారిని అవార్డులకు ఎంపిక చేస్తారు. ప్రతి ఏటా రిపబ్లిక్ డే సందర్భంగా పద్మ అవార్డులను ప్రకటిస్తూ వస్తున్నారు.తెలుగు సినీ నటుడు నందమూరి బాలకృష్ణకు పద్మ అవార్డు ప్రకటించింది.

కళల రంగంలో బాలకృష్ణకు (ఏపీ) పద్మభూషణ్ అవార్డు వచ్చింది. తెలంగాణ నుంచి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను (ప్రజావ్యవహారాలు) పద్మశ్రీ వరించింది.మిరియాల అప్పారావు (కళలు-ఏపీ), కేవల్ కృష్ణ (సాహిత్యం-ఏపీ), మాడుగుల నాగఫణిశర్మ (కళలు-ఏపీ), పంచముఖి రాఘవాచార్య (సాహిత్యం-ఏపీ) పద్మశ్రీ అవార్డు వచ్చాయి. కన్నడ నటుడు అనంతనాగ్‌కు (కళలు), తమిళ నటుడు అజిత్ కుమార్ (కళలు), తమిళ సీనియర్ నటి శోభనకు(కళలు), మహారాష్ట్రకు చెందిన శేఖర్ కపూర్ (కళలు), కేరళ హాకీ క్రీడాకారుడు శ్రీజేష్, ఢిల్లీకి చెందిన బబేక్ దేబ్రయ్ (సాహిత్యం), మహారాష్ట్రకు చెందిన మనోహర్ జోషి (ప్రజావ్యవహారాలు), బీహార్ నుంచి సుశీల్ కుమార్ మోదీ (ప్రజావ్యవహారాలు) పద్మభూషణ్ వచ్చాయి.కేంద్ర ప్రభుత్వం 139 మందికి పద్మ పురస్కారాలు ప్రకటించింది. ఏడుగురికి పద్మ విభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలు వచ్చాయి.

## పద్మ అవార్డులు వచ్చింది వీరికే..

జరోనస్ మాశెట్టి.. బ్రెజిల్, వేదాంత గురువు
షేఖా ఏజే అల్ సబాహ్, కువైట్, యోగా
నరేన్ గురుంగ్, నేపాల్, జానపద గాయకుడు
హర్వీందర్‌సింగ్, హర్యానా, పారా ఒలింపియన్ గోల్డ్‌మెడల్ విన్నర్
భీమ్ సింగ్ భవేష్, బిహార్, సామాజిక కార్యకర్త
పి దక్షిణా మూర్తి, పుదుచ్చేరి, డోలు విద్వాంసుడు
ఎల్ హంగ్‌థింగ్, నాగాలాండ్, వ్యవసాయం
బేరు సింగ్ చౌహాన్, మధ్యప్రదేశ్, జానపద గాయకుడు
హరిమన్ శర్మ, హిమాచల్ ప్రదేశ్, ఆపిల్ సాగుదారుడు
జుమ్దే యోమ్‌గామ్ గామ్లిన్, అరుణాచల్ ప్రదేశ్, సామాజిక కార్యకర్త
విలాస్ దాంగ్రే, మహారాష్ట్ర, హోమియోపతి వైద్యుడు
వెంకప్ప అంబానీ సుగటేకర్, కర్ణాటక, జానపద గాయకుడు
నిర్మలా దేవి, బిహార్, చేతి వృత్తులు
రాధా బహిన్ భట్, ఉత్తరాఖండ్, సామాజిక కార్యకర్త
జోయ్నచరణ్ బతారీ, అసోం, థింసా కళాకారుడు
సురేశ్ సోనీ, గుజరాత్, సోషల్‌వర్కర్
పాండి రామ్ మాండవి, ఛత్తీస్‌గఢ్, కళాకారుడు
లిబియా లోబో సర్దేశాయ్, గోవా, స్వాతంత్ర్య సమరయోధురాలు
గోకుల్ చంద్రదాస్, పశ్చిమ బెంగాల్, కళలు
సల్లీ హోల్కర్, మధ్యప్రదేశ్, టెక్స్‌టైల్స్
మారుతీ భుజరంగ్‌రావు, మహారాష్ట్ర సాంస్కృతికం-విద్య
బతూల్ బేగమ్, రాజస్థాన్, జానపద కళాకారురాలు
వేలు ఆసన్, తమిళనాడు, డప్పు వాద్యకారుడు
భీమవ్వ దొడ్డబాలప్ప శిల్లేక్యాతర, కర్ణాటక, తోలుబొమ్మలాట
పర్మార్ లావ్జీభాయ్ నాగ్జీభాయ్, గుజరాత్, చేనేత
విజయలక్ష్మి దేశ్‌మానే, కర్ణాటక, వైద్యం

# విధ్వంసం నుంచి అబివృద్ధి వైపు అడుగులు

పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం రూ.12,148 కోట్లు ఇవ్వడంతో పనులు పునః ప్రారంభం అయ్యాయని చెప్పారు. డయాఫ్రమ్ వాల్ పనులు మొదలుపెట్టినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం మళ్లీ రివైవల్ ప్యాకేజీ ఇచ్చిందని పేర్కొన్నారు. విశాఖ రైల్వే జోన్ పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయని చంద్రబాబు చెప్పారు. దావోస్ పర్యటన అనంతరం సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వ్యక్తులు సైతం నేడు మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. విమర్శలు చేసేవారు ఐదేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమైనా తీసుకువచ్చారా?. మాతృభూమి మీద ప్రేమతో వచ్చిన అమరరాజాను వేధించారు. కానీ ఎన్డీయే ప్రభుత్వంలో అటువంటి వేధింపులు ఉండవన్నారు. ప్రజావేదికతో మొదలైన విధ్వంసం ఐదేళ్లపాటు సాగిందన్నారు. సింగపూర్ వాళ్లకు కూడా జగన్ ప్రభుత్వం విధ్వంసం చూపించిందని.. అందువలనే వాళ్ళు రావడానికి విముఖత చూపించారని తెలిపారు. ఏపీ అంటే గ్లోబల్‌గా అసహ్యం వేసే పరిస్థితికి తీసుకుని వచ్చారని మండిపడ్డారు. రాజకీయాల్లో అర్హత లేని వ్యక్తులు వస్తే ఇటువంటి పరిస్థితి వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు చేశారు. ఏపీకి హైదరాబాద్ లేదు అని రేవంత్ రెడ్డి అన్న వ్యాఖ్యలపై స్పందించిన సీఎం.. 'నేను హైదరాబాద్‌ను తెలుగు కమ్యూనిటీ కోసం డెవలప్ చేశాను.. దానిని ఎవరూ ఎలా చెప్పుకున్నా పర్వాలేదు' అని తెలిపారు.. జిందాల్ కూడా దావోస్ వచ్చారని... కడప స్టీల్ గురించి స్టార్ట్ చేయమని చెప్పినట్లు తెలిపారు. 95 వేల కోట్లు రూపాయలతో బీపీసీఎల్ రిఫైనరీ ఏపీలో స్టార్ట్ కాబోతుందన్నారు. ఆరునెలల్లో డీపిఆర్ రెడీ అవుతుందన్నారు. దేనికోసం దావోస్ వెళ్లి ఎంవోయూ ఎందుకు చేసుకోవాలని... అవసరం లేదుగా..ఎంవోయూలు చేసుకుంటేనే పరిశ్రమలు వచ్చినట్లు కాదన్నారు. మనం చేసే నెట్‌వర్క్ వలన భవిష్యత్‌లో పరిశ్రమలు వస్తాయని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌ను గతంలో అలానే డెవలప్ చేశానని.. అక్కడే తన తరువాత వచ్చిన వాళ్ళు హైటెక్ సిటీని ఎవరూ కూల్చలేదన్నారు. ఏపీలో ప్రజలు వచ్చి తనను కలిసే ప్రజా వేదికను కూల్చేశారని... ఆ తరువాత కూడా విధ్వంసం జరిగిందన్నారు. వ్యవస్థలు కూడా విధ్వంసం జరిగాయన్నారు. రాజధాని లేకుండా చేసి మూడు ముక్కల ఆట ఆడారని మండిపడ్డారు. గన్నవరం ఎయిర్‌పోర్ట్ కు వచ్చే విమానాలు కూడా తగ్గిపోయాయని తెలిపారు. వారికి ఇచ్చే రాయితీలు కూడా జగన్ ఆపారన్నారు. మళ్ళీ వీటన్నిటినీ సరిదిద్దుతున్నానని... మళ్ళీ పునర్నిర్మాణం చేస్తున్నానని చెప్పారు. అందువలనే మనం ముందు వీటిపై దృష్టి పెట్టాలి.. వీటితో పాటు పరిశ్రమలు కూడా తెచ్చుకోవాలన్నారు. మన ఫ్రెండ్ షిప్, మన నెట్వర్క్ తప్పనిసరిగా పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ఉపయోగపడతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.రూ.95 వేల కోట్లతో ర్గి÷నైరీ ఏపీలో స్టార్ట్ కాబోతుంది. ఆరు నెలల్లో డీపీఆర్ రెడీ అవుతుంది. అతిపెద్ద ర్గి÷నైరీ రామాయపట్నంలో రూ.96 వేల కోట్లతో వస్తుంది. మిట్టల్ ప్లాంట్ అనకాపల్లికి వస్తోంది. రూ.1.35లక్షల కోట్లతో పనులు మొదలుపెడుతున్నారు. మరో సంవత్సరంలో కాకినాడకు గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ రాబోతుంది. మొత్తం రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులతో వివిధ పరిశ్రమలు ఏపీకి రాబోతున్నాయి. గూగుల్ హెడ్‌తో మొన్న మాట్లాడాం. వారికి ఉన్న సమస్యలన్నీ తొలగించా. గూగుల్ సెంటర్ వైజాగ్‌లో ప్రారంభమైన వెంటనే అది గేమ్ ఛేంజర్ అవుతుంది. టీసీఎస్ కూడా వైజాగ్‌లో సెంటర్ ఏర్పాటు చేయబోతుంది. వైజాగ్ త్వరలో ఐటీ హబ్ కాబోతుందని అన్నారు. గన్నవరం ఎయిర్‌పోర్టుకు వచ్చే విమానాలూ తగ్గిపోయాయి. వారికి ఇచ్చే రాయితీలూ జగన్ ఆపేశారు. నేను మళ్లీ వీటన్నిటినీ సరిదిద్దుతున్నా. వీటిని మళ్లీ పునర్నిర్మాణం చేస్తున్నా. అందువల్ల ముందు వీటిపై దృష్టి పెట్టాలి. వీటితోపాటు పరిశ్రమలూ తెచ్చుకోవాలి. ఏపీలో పర్యాటక రంగం పెరగాలి. వ్యవసాయంలోనూ డిమాండ్ ఉన్న పంటలు పండించేలా రైతులను ప్రోత్సహించాలి. ఆక్వా కల్చర్‌ను పెంపొందించాలి. దావోస్ పర్యటనలో బిల్ గేట్స్‌తో మాట్లాడిన సమయంలో ఏఐ, దీప్ టెక్ ప్రాజెక్టుల్లో ఏపీకి అడ్వైజర్‌గా ఉండాలని ఆయన్ని కోరాను. అందుకు బిల్ గేట్స్ అంగీకరించారు. బిల్ గేట్స్ వైద్య రంగంలో కొన్ని వినూత్న పద్ధతులు ఏపీలో చేద్దామని చెప్పారు. ప్రివెంటివ్, క్యూరేటివ్ మెడిసిన్‌లోనూ వినూత్న పద్ధతులకు గేట్స్ మిలిందా ఫౌండేషన్ సహకరిస్తుందని ఆయన చెప్పారు. అయితే ఇవన్నీ చేయాలంటే సుస్థిర పాలన, ప్రభుత్వం కొనసాగింపు ఉండాలి. ఆ దిశగానే ప్రయత్నాలు చేస్తున్నాం

## రాజ్యసభకు విజయసాయి రాజీనామా

# ఆమోదించిన ఛైర్మన్ జగదీప్ ధన్కడ్

**వైకాపాతో విభేదాలు లేవన్న విజయసాయి**

**తనలాంటి వారు ఎందరు వెళ్లినా జగన్ ప్రభతగ్గదని వెల్లడి**



**న్యూఢిల్లీ, జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్)**

వ్యక్తిగత కారణాలతోనే వైకాపా రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశానని విజయసాయిరెడ్డి తెలిపారు. జగన్‌కు విషయం తెలిపే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని అన్నారు. తనలాంటి వారు ఎందరు బయటకు వెళ్లినా జగన్‌కు వచ్చిన నష్టం లేదన్నారు. రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌కు రాజీనామా లేఖ సమర్పించానని.. దాన్ని ఆయన ఆమోదించారని చెప్పారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో విజయసాయిరెడ్డి మాట్లాడారు. 'ఇంకా మూడున్నరేళ్ల పదవీ కాలం ఉన్నప్పటికీ రాజీనామా చేశాను. రాజీనామా మాత్రమే కాదు.. రాజకీయాల నుంచి కూడా వైదొలగాలని నిర్ణయించుకున్నాను. వైకాపా 2019లో 151 స్థానాలు సాధించింది. 2024 ఎన్నికల్లో ఆ పార్టీకి 40 శాతం ఓటింగ్ వచ్చింది. జగన్ అత్యంత ప్రజాదరణ గల నాయకుడు. నాలాంటివాళ్లు వెయ్యి మంది వీడినా ఆయనకు ఉన్న ఆదరణ తగ్గదనేది నా ఉద్దేశం. రాజీనామా నిర్ణయాన్ని లండన్ పర్యటనలో ఉన్న జగన్‌కు ఫోన్‌లో వివరించాను. వైకాపాకు 11 మంది ఎమ్మెల్యేల బలమే ఉంది. నా రాజీనామాతో కూటమి లబ్ది పొందుతుంది' అని విజయసాయిరెడ్డి అన్నారు.

అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు విజయసాయిరెడ్డి సమాధానమిచ్చారు. 'సుదీర్ఘ రాజకీయ జీవితంలో నాకు తెలిసి ఏరోజూ అబద్దాలు చెప్పలేదు. హిందూ ధర్మాన్ని, వెంకటేశ్వరస్వామిని నమ్మిన వ్యక్తిగా అబద్దాలు చెప్పను. వైఎస్ కుటుంబంతో నాలుగు దశాబ్దాలుగా అనుబంధముంది. వైఎస్ రాజారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, జగన్.. ఇలా మూడు తరాలుగా ఆ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. వారితో విభేదాలు లేవు.. భవిష్యత్తులోనూ రావు. 2011 ఆగస్టు 10న ఎఫ్ఐఆర్ ఫైల్ చేశారు. ఆ కేసుల్లో అప్రూవర్‌గా మారాలని ఎంత బలవంతపెట్టినా నిరాకరించాను. దైవాన్ని నమ్మిన వ్యక్తిగా నమ్మకద్రోహం, మోసం చేయడం నాకు తెలియదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాపై కాకినాడ సీపోర్టుకు సంబంధించిన కేసు పెట్టారు. లుక్ అవుట్ నోటీసు జారీ చేశారు. ఈడీ విచారణకు హాజరయ్యాను. కేవీ రావుతో సన్నిహిత సంబంధాలు, వ్యాపార లావాదేవీలు లేవని చాలా స్పష్టంగా చెప్పాను. కేవీ రావు చెప్పేది నిజమైతే ఆయన తన పిల్లలపై ప్రమాణం చేయాలి. కేసు పెట్టాకే కాకినాడ సీపోర్టు లావాదేవీల విషయం తెలిసింది. విక్రాంత్‌రెడ్డితో నాకున్న పరిచయం తక్కువ. నాకు ఏ వ్యాపారాలు లేవు.. నేను దేనిలోనూ భాగస్వామిని కాదు. 365 రోజులూ పార్టీ కోసమే పనిచేశా. వ్యాపార లావాదేవీలపై నాతో మా వియ్యంకుడు ఏరోజూ చర్చించలేదు. కుటుంబ వ్యవహారాలు బాగుండాలంటే ఆర్థిక, వ్యాపార లావాదేవీలు ఉండకూడదని బలంగా నమ్ముతానని అన్నారు. రాజకీయాల నుంచి తప్పుకొంటే ఇంకా బలహీనుడిని అవుతాను. అలాంటప్పుడు కేసులు ఎందుకు మాఫీ చేస్తారు?నన్ను ఎందుకు తప్పిస్తారు? నేను రాజకీయాల్లోకి వచ్చినప్పటికీ, ఇప్పటికీ పరిస్థితులు వేరు. రాజ్యసభ ఎంపీగా అటు రాష్ట్రానికి, ఇటు పార్టీకి న్యాయం చేయలేను. నాకంటే శక్తి సామర్థ్యాలు ఉన్న వ్యక్తులు రాజ్యసభకు వస్తే రాష్ట్రానికి ఉపయోగ పడతారనే కారణంతో రాజీనామా నిర్ణయం తీసుకున్నాను. నాకు ఎవరిపైనా కోపంలేదు.. రాజీనామాలో ఎవరి ఒత్తిడీ లేదు. ఎవరికీ భయపడే తత్వం నాది కాదు. దేన్నైనా ధైర్యంగా ఎదుర్కొంటాను'అని విజయసాయిరెడ్డి అన్నారు.

# చంద్రబాబు బృందానికి దారి ఖర్చులు కూడా రాలేదు : రోజా

## హింసాత్మక ఘటనలతో పెట్టుబడులకు వెనుకంజ

**జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్)**

పొరుగు రాష్ట్రాలు లక్షల కోట్ల పెట్టుబడులతో తిరిగి వస్తే...చంద్రబాబు ఉత్తచేతులతో ఇంటిముఖం పట్టారని ఘాటుగా విమర్శించారు. పెట్టుబడిదారులు ఆసక్తిచూపకపోవడానికి లోకేశ్ పదేపదే చెబుతున్న రెడ్‌బుక్ రాజ్యాంగమే కారణమన్నారు. ఏపీలో హింసాత్మక, కక్షపూరిత చర్యల కారణంగానే పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు భయపడుతున్నారని రోజా విమర్శించారు. ఏపీ ముఖ్యమంత్రి దావోస్ పర్యటనపై మాజీమంత్రి రోజూ చురకలంటించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందుకు రావడం లేదని ఆమె ఆరోపించారు. అధికారులపై అక్రమ కేసులుపెట్టి వేధిస్తుంటే పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందుకొస్తారన్నారు. రాష్ట్రంలో నిత్యం దాడులు,అత్యాచారాలు ఎక్కువయ్యాయని....నేరాల సంఖ్య గణనీయంగా పెరిగిపోయిందని రోజా విమర్శించారు.ఇలాంటి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరికి మాత్రం ఆసక్తి ఉంటుందన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం వల్లే పెట్టుబడులు రావడం లేదని దుయ్యబట్టారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేవని...రోడ్లపైనే నరుక్కుంటున్నారని ఆమె ఘాటుగా విమర్శించారు. కోట్లు ఖర్చుపెట్టి విమానాల్లో దావోస్ వెళ్లిన చంద్రబాబు,లోకేశ్ ఒక్క ఒప్పందం కూడా చేసుకోలేకపోయారని రోజామండిపడ్డారు. రూ.20 కోట్లు ఖర్చు చేసి దావోస్ వెళ్లి ఉత్త చేతులతో ఊపుకుంటూ వచ్చారన్నారు. ప్రత్యేక విమానాలు, ఫైవ్‌స్టార్ హొటళ్లకు కోట్లు ఖర్చు చేశారన్నారు. గతంలో జగన్ దావోస్ వెళ్లినప్పుడు లక్షా 20 వేల కోట్లు పెట్టుబడులు తెచ్చారని....విశాఖలో గ్లోబల్ సమ్మిట్ ద్వారా రూ.13.5 కోట్లు పెట్టుబడులు పెట్టించారని రోజా గుర్తు చేశారు.ఇప్పుడు ప్రధాని మోడీ ప్రారంభిస్తున్న ప్రాజెక్ట్‌లన్నీ గతంలో జగన్ తీసుకొచ్చినవేనని ఆమె గుర్తు చేశారు. ఉపముఖ్యమంత్రి పవన్ ఉండగా....చంద్రబాబు తన కుమారుడు లోకేశ్‌ను దావోస్ తీసుకెళ్లాడని రోజా ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్‌కల్యాణ్‌ను దావోస్ ఎందుకు తీసుకెళ్లలేదని ఆమె ప్రశ్నించారు. దావోస్‌లో ఒక్కటంటే ఒక్క ఒప్పందం జరగకపోవడం సిగ్గుచేటన్నారు. చంద్రబాబు ఏడు నెలల పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయ్యిందన్నారు. పొరుగు రాష్ట్రం తెలంగాణలో లక్షా 32వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని...ఏపీకి ఎందుకు రాలేదని ఆమె ప్రశ్నించారు. చంద్రబాబు చెప్పే కట్టుకథలు ఏపీ ప్రజలు విన్నారు గానీ..ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు పట్టించుకోలేదని రోజా విమర్శించారు. వైఎస్ జగన్ పాలన చూసి అదానీ,అంబానీ, జిందాల్ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారని...చంద్రబాబు పాలన బేరీజు వేసుకుని పారిశ్రామికవేత్తలు పారిపోతున్నారని రోజా విమర్శించారు. పెట్టుబడులు తీసుకురాకుండా ఏ ముఖం పెట్టుకుని చంద్రబాబు బృందం ఏపీలో అడుగుపెట్టిందని రోజా ప్రశ్నించారు. దావోస్‌లో భారీ పెట్టుబడులు తెచ్చి 4 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చంద్రబాబు ఊదరగొడితే యువత ఆశగా ఎదురుచూసిందని రోజా అన్నారు. తెలంగాణ రూ.1.32 లక్షల కోట్లు, మహారాష్ట్ర 15.7 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు చేసుకున్నాయని రోజా తెలిపారు. దేశంలో అందరికన్నా సీనియర్ రాజకీయ నాయకుడినంటూ గొప్పలు చెప్పుకునే చంద్రబాబు మాత్రం ఒక్క రూపాయి ఒప్పందం కూడా చేసుకోలేదన్నారు. తన కుమారుడిని ప్రమోట్ చేసుకునేందుకు దావోస్ తీసుకెళ్లారు తప్ప...పెట్టుబడులు సాధించడానికి కాదన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ హత్యను ఖండించిన ఎం.పి బస్తిపాటి నాగరాజు

..కూటమి ప్రభుత్వం హత్యా రాజకీయాలను ప్రోత్సహించదు.

..హత్య చేసింది ఏ పార్టీకి చెందిన వారైన సరే కఠిన చర్యలు ఉంటాయి...

ఎం.పి నాగరాజు



**కర్నూలు ప్రతినిధి జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు జిల్లా ఆలూరు మండలం అరికేర గ్రామంలో శుక్రవారం జరిగిన ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్న హత్యను ఎం.పి బస్తిపాటి నాగరాజు తన కార్యాలయంలో తీవ్రంగా ఖండించారు... కూటమి ప్రభుత్వం హత్యా రాజకీయాలను ప్రోత్సహించదని స్పష్టం చేశారు..ముఖ్యమంత్రి చంద్రబాబు కక్షపూరిత రాజకీయాలు చేసే వారిని ,ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తల పై దాడులు చేసే వారు సొంత పార్టీ నేతలైన సరే చర్యలు తీసుకుంటామన్నారు. ఈరన్న ను టిడిపి నాయకులు హత్య చేశారని వై.సీ.పి నేతలు ఆరోపిస్తున్నారని, పోలీసు విచారణలో హత్యకు సంబంధించిన అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయన్నారు.. హత్య కు పాల్పడిన ఏ పార్టీకి చెందిన వారైనా సరే కఠిన చర్యలు ఉంటాయని ఎం.పి నాగరాజు తెలిపారు...

# నేడు మాంసపు విక్రయాలు బంద్

### నగర వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తాం

### నిషేధాజ్ఞలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు.



**కర్నూలు ప్రతినిధి జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్)** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ఎలాంటి జంతువులను వధించరాదని నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కబేళాలు, అన్ని రకాల మాంసపు విక్రయ దుకాణదారులు ఆదివారం దుకాణాలను మూసివేయాలని, హొటళ్ళు, రెస్టారెంట్లలలో ఎట్టిపరిస్థితుల్లోనూ మాంసపు పదార్థాలు విక్రయించకూడదని తెలిపారు. నగర వ్యాప్తంగా తనిఖీలు జరుగుతాయని, ఎవరైనా అమ్మకాలు చేస్తూ పట్టబడినా, నిషేధాజ్ఞలు ఉల్లంఘించి అమ్మకాలు చేసినట్లు తమ దృష్టికి వచ్చిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అటువంటి దుకాణ ట్రేడ్ లైసెన్స్ రద్దు చేసి, భారీ జరిమానా విధించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా చట్టపరమైన చర్యలు సైతం తీసుకుంటామని, కావున వ్యాపారాలు సహకరించాలని ప్రజారోగ్య అధికారి కోరారు.

# పారిశుద్ధ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు





**కర్నూలు ప్రతినిధి జనవరి25(రిపబ్లిక్ న్యూస్):** నగరంలో పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సాధించాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన చిదంబరావు వీధి, కృష్ణానగర్, కొత్తపేట, ఎన్ఆర్ పేట, తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజారోగ్యం దృష్టిలో ఉంచుకొని, మెరుగైన పారిశుద్ధ్యం అందించేందుకు ఏర్పడే ఆటంకాలను అధికారులు సమన్వయంతో పరిష్కరించాలన్నారు. మురుగు కాలువల్లో మురుగునీటి పారుదల సక్రమంగా ప్రవహించేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. పలు ప్రాంతాల్లో నూతన మురుగు కాలువలను, అదేవిధంగా మరమ్మత్తులు అవసరమైన ప్రదేశాలను కమిషనర్ పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిఈఈ శ్రీనివాస్ రెడ్డి, పారిశుద్ధ్య తనిఖీదారుడు లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

# చిట్ చాట్ విత్ టీచర్స్



**కర్నూలు ప్రతినిధి జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్)** ఎక్కడికి వెళ్ళినా ఉపాధ్యాయులతో కలసి కలివిడిగా మాట్లాడటం జిల్లా విద్యాధికారి శ్రీ.ఎస్ .శ్యామ్యూల్ పాల్ నైజం. ఆటో ప్రమాదంలో మరణించిన మంత్రాలయం మండలం విద్యానగర్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జి.అనూష మృతదేహాన్ని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సందర్శించి పూలమాల వేసి ఘననివాళులు అర్పించిన డీఈఓ అక్కడ కన్నీటి పర్యంతమై తిరుగు ప్రయాణమయ్యారు. మార్గమధ్యలో టీ కోసం ఆపగా రోడ్డు పక్క ఒక హొటల్ దగ్గర ఆపగా అక్కడ ఎర్రకోట జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కలిశారు. విద్యార్థి మరణవార్త కలచివేసిందని చెబుతూ ప్రమాదాలపై తీసుకోవాల్సిన అనేక విషయాలను పంచుకున్నారు. పిల్లల పట్ల మన బాధ్యత మరవకూడదని నిర్మాణాత్మక సూచనలు చేశారు. వాళ్ళతో కలసి టీ తాగుతూ ఈ సమాజ నిర్మాణంలో మన పాత్ర కీలకమంటూ మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల క్షేత్రస్థాయి సమస్యలను అలాగే పదవతరగతి ఫలితాలపై చిట్ చాట్ గా మాట్లాడుతూనే కీలక సూచనలు చేశారు. ఇలా మాట్లాడటం స్ఫూర్తిదాయకమని ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు..

# ఫీల్డ్ అసిస్టెంట్ కురువ వీరన్న హత్య అనాగరికం దారుణం

### రెడ్ బుక్ రాజ్యాంగం ను ఆపాలి

### ఎస్ వి మోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కర్నూలు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు



**కర్నూలు ప్రతినిధి జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు జిల్లా ఆలూరు లో జరిగిన వైఎస్ఆర్సిపి సానుభూతిపరుడైన కురువ వీరన్న (45)ఫీల్డ్ అసిస్టెంట్ తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల చేతిలో దారుణ హత్యకు గురైన విషయం తెలిసిన వెంటనే కర్నూలు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే శ్రీ ఎస్ వి మోహన్ రెడ్డి భౌతిక కాయని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు కుటుంబ సభ్యులను ఓదార్చారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కురువ ఈరన్న హత్య చాలా దారుణమని నలుగురు ఆడపిల్లలు ఇద్దరు మగ పిల్లలు ఉన్న వీరన్న కుటుంబము దిక్కులేనిది అయిందని తెలిపారు. లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగము కర్నూలు జిల్లాకు పాకిందని దీన్ని ఆపాలని లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలుగుదేశం పార్టీ వాని హెచ్చరించారు. మరణించిన ఈరన్న కుటుంబానికి తాము అండగ నిలుస్తామని తెలిపారు. పోలీసులు హంతకులను గుర్తించి వారిపై కేసు నమోదు చేయాలని లేకపోతే తాము ఈ విషయాన్ని రాష్ట్ర స్థాయిలో ఆందోళన చేస్తామని తెలిపారు. ఆయన వెంట హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ మరియు ఆలూరు ఎమ్మెల్యే వీరుపాక్షి వైఎస్ఆర్సిపి పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కగాంటి శ్రీదేవి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కర్నూలు సి క్యాంప్ సెంటర్ ఆటో స్టాండ్ లో

# 36వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు

### :- డిటిసి, ఎస్ శాంతకుమారి



**కర్నూలు ప్రతినిధి జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు నగరం సి క్యాంప్ సెంటర్ ఆటో స్టాండ్ లో 36 వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంతకుమారి, ఆదేశాల మేరకు. ఆర్టీవో భరత్ చావన్ ఆధ్వర్యంలో శనివారం సి క్యాంప్ సెంటర్ ఆటో స్టాండ్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు జరగబోయే రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రహదారి భద్రతలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలను తెలియజేశారు. ఈ సందర్భంగా సి క్యాంప్ సెంటర్ ఆటో స్టాండ్ లో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత పై అవగాహన గూర్చి తెలియజేస్తూ ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదనీ తెలిపారు. ఆటో డ్రైవర్లు ప్రయాణికుల పట్ల మర్యాదగా నడుచుకోవాలని సూచించారు. ప్రయాణికులు ఆటోలో వస్తువులు మర్చిపోతే సంబంధించిన పోలీస్ స్టేషన్లో వాటిని ఇచ్చి నిజాయితీని చాటుకోవాలని తెలిపారు. ఆటోలను అధిక వేగం మరియు రాష్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమన్నారు. ఆటో వాహనాదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి బుక్, ఇన్సూరెన్స్, పొల్యూషన్, పర్మిట్, ఫిట్నెస్ సర్టిఫికెట్ ను తప్పనిసరిగా ఆటోలో ఉంచుకొని నడపాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు, లైసెన్స్ కలిగి మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. నాలుగు చక్రాల వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండి తప్పనిసరిగా సీట్ బెల్ట్ ను ధరించాలి, మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ముఖ్యంగా వాహనాదారులు సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం ఎంతో ప్రమాదకరమనీ వారు తెలియజేశారు. కార్యక్రమంలో, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కె రవీంద్ర కుమార్, సుధాకర్ రెడ్డి, ట్రాన్స్పోర్ట్ హెడ్ కానిస్టేబుల్ విజయభాస్కర్, హొంగార్డులు ఆటో డ్రైవర్లు ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు యొక్క ప్రాధాన్యతను ,ఓటును ఎలా సద్వినియోగం అన్నా అంశంపై ప్రజలకు వివరించిన తహసీల్దార్





పాణ్యం, ప్రజారిపబ్లిక్ న్యూస్ ,మండలంలోని కేంద్రం తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవంను ఘనంగా నిర్వహించటం జరిగినది. ఈ సందర్భంగా పాణ్యం తహశీల్దార్ నరేంద్ర కుమార్ మాట్లాడుతూఓటు యొక్క ప్రాధాన్యతను మరియు ఓటును ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలి, అనే అంశాలను ప్రజలకు వివరించటం జరిగినది. మరియు పాణ్యం మండల పరిధిలోని సీనియర్ ఓటర్లైన .నాగలక్ష్మయ్య మరియు వీరా రాఘవ రెడ్డి ని సత్కరించటం జరిగినది. మరియు నూతనంగా తమ ఓట్లను నమోదు చేసుకున్నటువంటి పవన్ కుమార్ మరియు కుమారి, స్నేహ బాయి, లకు నూతన ఓటరు కార్డులను అందచేయుట జరిగినది. అలాగే 2024 సార్వత్రిక ఎన్నికల యందు ఉత్తమ సేవలందించినందుకు గాను మహేష్ బాబు, విశ్వవాణి, పద్మభుషనమ్మ మరియు శ్రీ ప్రవీణ్ కుమార్ ఉత్తమ బూత్ లెవెల్ అధికారులుగా అవార్డులు ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమం నందు తహశీల్దారు మరియు ఉప తహశీల్దారు లతో పాటు కార్యాలయ సిబ్బంది మరియు ప్రజానాయకులు సుభాన్, రంగ రమేష్ మరియు పసుపులేటి రమణమూర్తి పాల్గొన్నారు.

# రాయలసీమ రత్నం స్వాతంత్ర్య సమరయోధులు టి కే ఆర్ శర్మ

### క్లస్టర్ యూనివర్సిటీ వీసీ ఆచార్య డివిఆర్ సాయి గోపాల్





**కర్నూలు ప్రతినిధి జనవరి 25 రిపబ్లిక్ న్యూస్** ప్రముఖ స్వతంత్ర సమరయోధులు గాంధేయవాది రాయలసీమ గర్వించదగ్గ విశిష్ట దేశభక్తులు టి కె ఆర్ శర్మ (తాళ్లపల్లి కరణం రామచంద్ర శర్మ ) అని శతజయంతి ఉత్సవాన్ని జరుపుకోవడం సంతోషకరమని క్ల స్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ అన్నారు. క్లస్టర్ యూనివర్సిటీ సభ భవనంలో జరిగినటువంటి విలేకరుల సమావేశంలో మాట్లాడా రు. గాంధీ వర్ధంతి నాడు టికేఆర్ శర్మ శత జయంతి జరుపుతున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా బహుముఖీనమైన శర్మ గారి నాయకత్వాన్ని సమాజ ప్రేమను గుర్తుకు చేసుకుంటూ సదస్సు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. సాహితీ సదస్సు సహకారంతో శర్మ శతజయంతి సభను క్లస్టర్ యూనివర్సిటీ కెవిఆర్ క్యాంపస్ లో నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. గాడిచర్ల ఫౌండేషన్, సాహితీ సదస్సు అధ్యక్షులు కురాడి చంద్రశేఖర కల్కూర మాట్లాడుతూ ప్రముఖ సోషలిస్టుగా వందల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిపెట్టిన సహృదయులు అలాగే గాంధీజీ,ప్రకాశం బాటలో సిద్ధాంతాల వెంట నడిచిన ఉన్నత శ్రేణి జాతీయ నాయకులు శర్మ అని గుర్తుచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గాంధేయ సమతావాదం -నేటి ఆవశ్యకత అనే అంశంపై వక్తృత్వము వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. శర్మ శత జయంతి సభను విజయవంతం చేయాలని కుమారుడు టికే కృష్ణమూర్తి అల్లుడు మురళి కుటుంబ సభ్యులు కోరారు. రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టీకేఆర్ శర్మ శత జయంతి ఉత్సవాల్లో క్లస్టర్ యూనివర్సిటీ భాగస్వామ్యం అయినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ సమావేశంలో జె ఎస్ ఆర్ కె శర్మ, డాక్టర్ పార్వతి దేవి, డాక్టర్ ఫామీద డాక్టర్ వింధ్యావాసిని, తదితరులు పాల్గొన్నారు.

# అనూష మృతదేహానికి నివాళులర్పించిన డిఈఓ శ్యామ్యూల్ పాల్





**కర్నూలు ప్రతినిధి జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్)** శనివారం ఉదయం ప్రమాదావశాత్తు మృతి చెందిన ఎస్ యం కే వి ఉన్నత పాఠశాల, విద్యా నగర్ , మంత్రాలయం మండలం చెందిన 10వ తరగతి బాలిక జి .అనూష మృతదేహానికి ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జిల్లా విద్యాధికారి ఎస్. శ్యామ్యూల్ పాల్ పూలమాల వేసి నివాళులర్పించారు. 10వ తరగతి పరీక్షలకు హాజరు కావలసిన విద్యార్థిని ప్రమాదవశాత్తు మరణించడం దురదృష్టకరమైన పరిణామమని దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. డిఈఓ శ్యామ్యూల్ పాల్ సంఘటన తెలుసుకొని ఉన్నపాటున ఎమ్మిగనూరు వెళ్లి తల్లి తండ్రులను కలసి ఓదార్చి , వారి శోక సంద్రంలో తను కూడా కన్నీరు మున్నీరు అయ్యారు. బాలిక తండ్రికి అంత్యక్రియల నిమిత్తం వ్యక్తిగతంగా 10వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి తండ్రిని ఓదార్చారు. ఆవేదన పూడ్చలేనిదన్నారు. తమ పిల్లలు చదువుకునేందుకు బస్ సౌకర్యం కల్పించాలని చౌటుపల్లి, సుంకేశ్వరీ గ్రామప్రజలు కోరారు. విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్తానని హామీ ఇచ్చారు.

# స్మార్ట్ మీటర్స్‌ను రద్దు చేయాలి

## -ఎం . డి . అంజి బాబు, సిఐటి జిల్లా ప్రధాన కార్యదర్శి




**కర్నూలు ప్రతినిధి జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్)** కూటమి ప్రభుత్వం తక్షణమే స్మార్ట్ మీటర్లను తక్షణమే రద్దు చేయాలని కర్నూలు జిల్లా సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటీయు) కర్నూలు జిల్లా గౌరవ అధ్యక్షులు,ఎం. డి. అంజిబాబు, సిఐటీయు కర్నూలు నగర కార్యదర్శి మమ్మద్ షఫీ, డిమాండ్ చేశారు. శనివారం కర్నూలు జిల్లా విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్, ఎం.ఉమాపతి సమక్షంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటీయు), 2025 డైరీ, ఆ యూనియన్ క్యాలెండర్ ను విడుదల చేయడం జరిగింది. అనంతరం యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటీయు)జిల్లా సమావేశం సిఐటీయు జిల్లా కార్యాలయం కార్మిక కర్షక భవన్ నందు ఆ యూనియన్ కర్నూలు డివిజన్ అధ్యక్షులు, పి. మాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటీయు) జిల్లా గౌరవ అధ్యక్షులు,ఎం . డి. అంజిబాబు, సిఐటీయు నగర కార్యదర్శి మహమ్మద్ రఫీ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటీయు) ఎస్పీడీసీఎల్ కంపెనీ కమిటీ, ఉపాధ్యక్షులు. పి.నాగరాజు, కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. రమేష్ బాబు, ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు తక్షణమే రద్దు చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా అనేక సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న డి. ఏ . ఆరియార్స్ ఇవ్వాలని, 2023 పి.ఆర్. సి. ని కాంట్రాక్ట్ కార్మికులకు వర్తింపజేసి, వారందరికీ అరియర్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆదోని, ఎమ్మిగనూరు, కర్నూలు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు పి. మాబు, ఎం.నాగేంద్రప్ప, బి. కాలప్ప, కె. దేవేంద్రప్ప, యు. ఆంజనేయులు, ప్రసన్న ఆంజనేయులు, బి. అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వెదురు తరలిస్తున్న ఆటోలు సీజ్

## - రేంజర్ నాసిర్ ఝా




అటవీ కార్యాలయంలో పట్టుబడిన ఆటోల దృశ్యం

**బండి ఆత్మకూరు, జనవరి 25, (రిపబ్లిక్ న్యూస్):-** అక్రమంగా వెదురు తరలిస్తున్న రెండు ఆటోలను సీజ్ చేసినట్లు బండి ఆత్మకూరు మండల అటవీ అధికారి నాసిర్ ఝా తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం శనివారం తెల్లవారుజామున అక్రమంగా వెదురు తరలిస్తున్నట్లు రాబడిన సమాచారం మేరకు మా సిబ్బంది ఎఫ్ఎస్ఓ నాగరాజు, ఎఫ్బిఓ ప్రసన్నలు సిబ్బందితో కలిసి మండల పరిధిలోని సంత జూటూరు వద్ద దాడులు నిర్వహించారన్నారు. ఈ దాడుల్లో అక్రమంగా వెదురు తరలిస్తున్న రెండు ఆటోలను గుర్తించి అందులోని వెదురు దుంగలు స్వాధీనం చేసుకుని బండి ఆత్మకూరు రేంజి కార్యాలయానికి తరలించడం జరిగిందని చెప్పారు. అలాగే పట్టుబడిన రెండు ఆటోలు సంత జుటూరు గ్రామానికి చెందిన ఎల్లయ్య , నరసింహుడులకు చెందినవిగా గుర్తించి వారి ఇరువురుపై కేసు నమోదు చేయడం జరిగిందని వెల్లడించారు.అయితే ఒక్కొక్క ఆటోలో 100 వెదురు దుంగల చొప్పున మొత్తం 200 ల వెదురు దుంగలు ఉన్నాయన్నారు. వీటి విలువ సుమారు రూ 20 వేల వరకు ఉంటుందన్నారు. దీంతో రెండు ఆటో లను సీజ్ చేయడం జరిగిందని రేంజర్ తెలిపారు. ఈ దాడుల్లో అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పే యూజిసి ముసాయిదా నిబంధనలు తక్షణమే రద్దు చేయాలి

## వైస్ ఛాన్సెలర్స్ నియామకం గవర్నర్లకు అప్పచెప్పే ప్రభుత్వం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి.



**కర్నూలు ప్రతినిధి జనవరి 25(రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు: ఫెడరల్ హక్కులను కాలరాసే, ప్రభుత్వ యూనివర్శిటీలను మూసివేసే కుట్రలకు%ఖ+జ% తెరలేపిందని,వైస్ ఛాన్సలర్ లను గవర్నర్లకు కట్టబెట్టే నిర్ణయాని వెనక్కి తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు సోమన్న అధ్యక్షతన ఏర్పాటు చేశారు. మాట్లాడుతూ భారత దేశ ఉన్నత విద్యారంగంలో ప్రమాదకరమైనదిగా ఈ ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. విద్యను మరింత కేంద్రీకరణ, కార్పోటీ కరణ, కాషాయకరణ చేసే దిశగా బీజేపీ పునుకుంటుందని అన్నారు. నూతన జాతీయ విద్య విధానం 2020 లో భాగంగా తీసుకొని వస్తున్నా ఈ ప్రతిపాదనలను ఫెడరిజం ప్రాథమీక సూత్రాలను ఉల్లంఘిస్తూ రాజ్యంగం మూల సూత్రాలను బలహీన పరిచే విధంగా ఈ ప్రతిపాదనలు ఉన్నాయి అన్నారు. అదే కాకుండా విద్యలో రాష్ట్రల హక్కులను దెబ్బతీసి వారి స్వయంప్రతిపత్తిని అణిచివేస్తున్నాయన్నారు విద్యను బలవంతంగా కేంద్రికరించి భారత రాజ్యాంగలో ఉమ్మడి జాబితాల్లో ఉన్న విద్య %ఖ+జ% నిబంధనల ద్వారా కేంద్రం రాష్ట్లాల హక్కులను లాక్కుంటుందన్నారు. ఇ విద్య విధానాలను వ్యతిరేకిస్తున్న రాష్ట్ర లలో ఇది బలవంతంగా అమలు చేసే కుట్రకు %దీజ్ఞూ% తెరలేపింది అన్నారు.బిజెపి ప్రభుత్వం నిబంధనలతో ఇండియన్ నాలెడ్జి సిస్టమ్స్( ఐకేఎస్ ) ప్రమోట్ చేయలని పేరుతో రాష్ట్రల జాబితా లో విద్య ఉండడం అవసరం అనే దానికి ఉందాహరణ తమిళనాడు కేరళ రాష్ట్ర ల విద్య పై చేస్తున్న కృషి నిదర్శనం అన్నారు.రాష్ట్ర ల పై గవర్నర్తో విద్య వ్యవస్థ పై ఎంత దాడి జరుగుతుందో చూస్తున్నాం రాష్ట్రలు తమ ప్రత్యేక సామజిక రాజకీయ సాంస్కృతిక ఆర్థిక అంశాలను అనుగుణంగా విద్య విధానాలను రూపొందిచుకోవడం ప్రాముఖ్యతను రాష్ట్రలను నొక్కి చెప్తున్నాయని,యూజీసీ ముసాయిదా పేరుతో తీసుకుంటున్న చర్యలు, పరిపాలన పరమైన సమస్య కాదని ఇది భారత రాజ్యాంగ నిర్మాణం పై దాడి అని ఆయన వ్యాఖ్యానించారు. భారతదేశంలో విశ్వవిద్యాలయాల సైదాంతిక నియంత్రణ కార్పొరేట్ శక్తులు లాభదయాక సాధనగా హిందుత్వ ప్రచార సాధనలాగా మారకుండా ఉద్యమించాల్సిన అవసరం ఉంది అన్నారు. ఉన్నత విద్యను పడుకునేందుకు విద్య వేతలు విద్యార్థులు యూజీసీ ముసాయిదా మార్గదర్శకాలు వ్యతిరేకంగా ఉద్యమించడానికి విద్యార్థులు సమయత్తం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాబీర్ భాష, జిల్లా సహాయ కార్యదర్శులు శరత్ కుమార్, రంగస్వామి, థామస్,ఉపాధ్యక్షులు వీరేష్,దస్తగిరి, నగర అధ్యక్షులు అభి పాల్గొన్నారు.

# బాడీ డొనేషన్ స్వచ్ఛందంగా ముందుకొచ్చిన దంపతులు..

## అభినందించిన కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్... డా. కె. చిట్టి నరసమ్మ.



**కర్నూలు ప్రతినిధి జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్):** బనగానపల్లి మండలం యనగండ్ల ఆ గ్రామములో నివాసం ఉంటున్న దినేష్, శకుంతల దంపతులు వారి మరణాంతరం తమ బాడీలను వైద్య విద్యార్థుల పరిశోధన నిమిత్తం కర్నూల్ మెడికల్ కళాశాల ఉపయోగించుకోవచ్చని తెలుపుతూ తమ అంగీకార పత్రాన్ని శనివారం కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ కలిసి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ మాట్లాడుతూ స్వచ్ఛందంగా బాడీ డొనేషన్ కు ముందుకు రావడం అన్నది. గొప్ప విషయం అని వారిని అభినందించారు. బాడీ డొనేషన్ అన్నది ఒక గొప్ప కార్యక్రమమని వ్యక్తుల మరణాంతరం వారి,కుటుంబ సభ్యులు అంగీకారము తోనే ఆ ప్రక్రియ నిర్వహిస్తామని తెలిపారు. వైద్య విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుంద అన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలు నాశనం చెయ్యొద్దు : ఆప్టా



కర్నూల్లో ప్రతినిధి జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్) గత ప్రభుత్వం జి ఓ 117 ద్వారా రాష్ట్రం లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లను పూర్తిగా నాశనం చేసింది అనే విషయం అందరికీ తెలుసు. అట్టి ప్రభుత్వమే జి ఓ 117 కు సవరణ చేస్తూ ప్రాథమిక పాఠశాల లో 1:20 ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి దాటిన తర్వాత రెండవ టీచర్ పోస్టు ను ఇచ్చింది. ఐన గ్రామీణ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో నమోదు తగ్గి, ప్రవేట్ పాఠశాల దారి పట్టారు. జి ఓ 117 రద్దు చేసి మోడల్ స్కూల్ ఏర్పాటు చేయడం శుభ పరిణామం ఐన మరల ఫౌండేషన్ పాఠశాల పేరు తొ విద్యా హక్కు చట్టం పేరు చెప్పి 1:30 ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి ఏర్పాటు చేయడం దారుణం. దీని వలన మోడల్ స్కూల్ పరిస్థితి బాగున్న ఏకోపాధ్యాయా ప్రాథమిక పాఠశాలలు ఎక్కువ కావడం జరుగుతుంది. కాబట్టి ఫౌండేషన్ ప్రాథమిక పాఠశాల లో కూడా 1:20 దాటిన తరువాత రెండో పోస్టు మంజూరు చేసి రాష్ట్రం లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను కాపాడవలసింది గా రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ బాబు గారి కి లేఖ ద్వారా ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) రాష్ట్ర అధ్యక్షుడు ఎ జి ఎస్ గణపతి రావు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకి ప్రకాష్ రావు తెలిపారు

# సలాం ఖాన్ టవర్ నిర్మాణపనుల నిలుపుదల పై

## కర్నూలు నగర పాలకసంస్థ కమీషనరు వివరణ



**కర్నూలు ప్రతినిధి జనవరి 22 (రిపబ్లిక్ న్యూస్)** కీర్తి శేషులు శ్రీ. సలాం ఖాన్ గారు కర్నూలు మునిసిపల్ చైర్ పర్సన్ గా ప్రజాసేవ చేసియున్నారు. వారి పేరుతో స్మారక గడియారపు స్తూపమును కిడ్స్ వరల్డ్ ఎదుగుగా వున్న సర్కిల్ నందు ప్రతిష్టించవలెనని 2010వ సంవత్సరంలో మాజీ మంత్రి వర్యులు టి.జి. వెంకటేష్ కోరియున్నందున కర్నూలు నగర పాలక సంస్థ కౌన్సిల్ వారి తీర్మానము సంఖ్య 394, తేది: 08.11.2012న ప్రతిపాదనను ఆమోదించియున్నారు. సదరు తీర్మానమును వ్యతిరేకిస్తూ బి. బుచ్చిబాబు, %S/o% పెంచలయ్య, బాపూజీ నగర్, కర్నూలు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానము, హైదరాబాద్ 5233/2014 నందు కేసు దాఖలు చేసియున్నారు. అందుపై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానము, హైదరాబాద్ వారు తేది: 14.03.2014 నాడు సదరు సలాం ఖాన్ టవర్ నిర్మాణము వెంటనే నిలుపుదల చేయవలెనని తెలుపుతూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసియున్నారు. ఈ విషయం ఇట్లా ఉండగా, 2024లో వచ్చిన అధికారులు మరియు యంత్రాంగము హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల విషయం తెలియక సదరు కిడ్స్ వరల్డ్ సర్కిల్ నందు పిల్లర్ల నిర్మాణం కొంత ఎత్తు వరకు నిర్మాణం చేసి యున్నారు. అందులకు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానము, ఆంధ్ర ప్రదేశ్ వారు వారి ఆదేశములు ఉల్లంఘించినారని ఫిర్యాదు చేస్తూ శ్రీ బి. బుచ్చిబాబు, కర్నూలు వారు కేసు నెం. 2532/2024 నందు కోర్టు ఉత్తర్వుల ఉల్లంఘన కేసు దాఖలు చేసియున్నారు. కావున, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానము ఆదేశముల ప్రకారం సదరు పనిని నిలుపుదల చేయడమే కాక, కొత్తగా నిర్మించిన పిల్లర్లను తొలగించడమైనది. కోర్టు కేసుల కారణంగా న్యాయస్థానపు ఉత్తర్వుల ప్రకారమే కర్నూలు నగర పాలక సంస్థ తగు చర్యలు తీసుకొనడమైనది. ఈ విషయం కీర్తి శేషులు సలాం ఖాన్ గారి కుటుంబ వారసులకు కూడా తెలియజేయడమైనదని కర్నూలు నగర ప్రజలకు, మీడియా ప్రతినిధులకు మరియు సోషల్ మీడియా వారికి సవినయముగా తెలియజేయడమైనది.

# జాతీయ క్రీడలకు ఒలంపిక్ సంఘం నేత



కర్నూలు. ప్రతినిధి జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్) ఈనెల 28 నుంచి వారం రోజులపాటు జరిగే 38వ జాతీయ క్రీడలకు జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు బి. రామాంజనేయులు రగ్బీ ఇండియా తరపున అఫీషియల్ గా వెళ్ళ నున్నట్లు చెప్పారు.ఈనెల 28న డెహ్రాడూన్ లో జరిగే జాతీయ క్రీడల ప్రారంభత్సవాన్ని వీక్షించి అనంతరం వివిధ క్రీడాంశాల్లో జరిగే పోటీలను పరిశీలించనున్నట్లు చెప్పారు. రామాంజనేయులు జాతీయ క్రీడలకు వెళ్లటం పట్ల జిల్లా క్రీడా సంఘ అధ్యక్ష కార్యదర్శులు హర్షవర్ధన్ (అథ్లెటిక్స్), షేక్షావలి (వెయిట్ లిఫ్టింగ్), గంగాధర్ (సాఫ్ట్బాల్) ఎం ఎండి భాష (రైఫిల్ షూటింగ్), నాగరత్నమయ్య (ఆర్చరీ) శ్రీనివాసులు (హ్యాండ్ బాల్), గుడిపల్లి సురేంద్ర (రగ్బీ), దాసరి సుధీర్ (హాకీ), పరుశరాముడు (షూటింగ్ బాల్), వెంకటేశ్వర్లు (తైక్వాండో), నవీన్ (సాఫ్ట్ టెన్నిస్) వేణుగోపాల్ (పవర్ లిఫ్టింగ్), కోలా ప్రతాప్ (కరాటే ) చిన్న సుంకన్న ప్రైవేటు సంఘం ,మున్నా, (వాలీబాల్), నాగేశ్వరరావు (నెట్బాల్), తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# “ప్రజాస్వామ్యానికి పునాది - మీ ఓటు”




కర్నూ లు ప్రతినిధి జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్) ప్రజాస్వామ్యానికి పునాది లాంటిది ఓటు హక్కు అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ %ఉ% కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ అన్నారు. కర్నూలు మెడికల్ కళాశాలలో జనవరి 25 “జాతీయ ఓటరు దినోత్సవం “ ను పురస్కరించుకొని ఓటు హక్కు పై విద్యార్థులకి అవగాహన కలిగించడం జరింగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పౌరులు అధిక సంఖ్యలో ఓటుహక్కును వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిన వారు అవుతారని ఆమె అన్నారు. విధిగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు గా తమ పేరును నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఓటు అన్నది పౌరుల ప్రాథమిక బాధ్యతగా గుర్తు ఎరగాలన్నారు . ఎలాంటి ప్రభుత్వం ఉండాలి,ఎలాంటి నాయకులను ఎన్నుకోవాలి అన్నది ఓటరు యొక్క నిర్ణయం పై ఆధారపడి ఉంటుందని కావున తమ పాలకులు ఎలాంటి కావాలో నిర్ణయించుకోవాల్సింది ప్రజలేనని తెలిపారు. కావున ఓటరు గా నమోదు చేయించుకోవడం, ఓటు హక్కు వినియోగించుకోవడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో ఓటరుప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అరుణ, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సోమశేఖర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణమోహన్ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## కురువలపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం...
### -కురువ సంఘల నాయకులు



**కర్నూ లు ప్రతినిధి జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్)** కురువ కులస్తులపై దాడులను అరికట్టాలని కర్నూలు లో కురవ సంఘల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని అరికేల గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న కురవ ఈరన్న ను దారుణంగా హత్య చేశారు. ఈహత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వారు జిల్లా ఎస్పీ ని కోరారు. ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగ విషయంలో హత్య జరిగి ఉంటుందని వారు అనుమానం వ్యక్తం చేశారు. మృతుడి కి ఐదు మంది పిల్లలు ఉన్నందున వారి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు. హత్య చేసిన వారిని వెంటనే గుర్తించి ఇలాంటి ఘటనలు పునారవృతం కాకుండా చూడాలని వారు కోరారు. ఈకార్యక్రమంలోబత్తిన కిరణ్ కుమార్, రాయలసీమ రవికుమార్, శ్రీనివాసులు, తిరుమలేష్, లాలి,మహేంద్ర, లక్ష్మీ నారాయణ,పర్ల శేఖర్, వెంకట రాముడు, మురళి మోహన్, శివ లింగం, శివ నారయణ, రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటే వజ్రాయుధం
### - డిప్యూటీ తహసిల్దార్ గురునాథ్
### బండి ఆత్మకూరులో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం




ప్రతిజ్ఞ చేయిస్తున్న డిప్యూటీ తహసిల్దార్ గురునాథ్

బండి ఆత్మకూరు, జనవరి 25, (రిపబ్లిక్ న్యూస్):- ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సమర్థవంతంగా వినియోగించుకోవాలని డిప్యూటీ తహసిల్దార్ గురునాథ్ పిలుపునిచ్చారు. శనివారం 15వ జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రం బండి ఆత్మకూరులో ఆయన వివిధ శాఖల అధికారులు, విద్యార్థులతో కలిసి ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు అనేది అత్యంత విలువైన ఒక వజ్రాయుధం లాంటిదన్నారు. అలాంటి ఆయుధాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాల్సిన బాధ్యత ఓటర్ల పై ఉందన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆయన ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఇందులో భాగంగా 90 సంవత్సరాలు పైబడిన ఇద్దరు ఓటర్లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మోహన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ వెంకటనారాయణ, వీఆర్వోలు ఏసు పాదం, నాగేశ్వరయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ జిక్కిరియా తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నేతలు టీజీవి కళక్షేత్రం ఎదుట ధర్నా చేయడం సరి కాదు
### - కళ క్షేత్ర అధ్యక్షుడు పతి ఓబులయ్య



కర్నూలు ప్రతినిధి జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్) సీపీఐ నేతలు టీజీవీ కళాక్షేత్రం ఎదుట ధర్నా చేయడం సరికాదని కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య అన్నారు. శుక్రవారం కళాక్షేత్రంలో సీపీఐ నేతల ఆధ్వర్యంలో ఓ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అనుకోకుండా ఓసంఘటన చోటుచేసుకొని కళాక్షేత్రం నిర్వహకులకు,సీపీఐ నేతల మద్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో శనివారం ఉదయం సీపీఐ నేతలు సీ. క్యాంపు లోని కళాక్షేత్రం ఎదుట పెద్ద ఎత్తున పత్తి ఓబులయ్య కు వ్యతిరేకంగా ధర్నా చేశారు. ఈఘటనపై టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య స్పందించారు. కళాక్షేత్రంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని అలా జరిగనట్లు రుజువు చేస్తే ఎలాంటి చర్యలకైనా సిద్ధం అన్నారు. సీపీఐ నేతలను తాను ఎలాంటి దుర్భాషలు ఆడలేదన్నారు.నేను దుర్భాషలు మాట్లాడి ఉంటే నిరూపిస్తే క్షమాపణ కోరుతానని చెప్పారు. అలాగే కావాలంటే నేనే స్వచ్ఛందంగా ఈ పదవికి రాజీనామా చేస్తాను రాజకీయ పార్టీతో కళాక్షేత్రానికి సంబంధం లేదన్నారు. టీజీవీ కళాక్షేత్రం కేవలం కళాకారుల కోసమే ఉందన్నారు. ఇలా తప్పుడు ఆరోపణలు చేయొద్దని మీకు చేతులెత్తి నమస్కరిస్తున్నానని పత్తి ఓబులయ్య తెలిపారు.

### తాగుబోతుల భర్తలను భరించలేకఒక్కటైన ఇద్దరు మహిళలు

గోరఖ్‌పూర్, జనవరి 25: భర్తలు పరమ తాగుబోతులు కావడంతో విసుగుచెందిన ఇద్దరు మహిళలు ఒక్కటయ్యారు. ఈ ఘటన యూపీలోని గోరఖ్‌పూర్‌లో జరిగింది. కవిత అనే ఓ మహిళ.. గుంజా అలియాస్ బబ్లూ అనే మరో మహిళను పెళ్లాడింది. డియోరియోలో ఉన్న చోటీ కాశీ శివాలయంలో ఆ ఇద్దరు పెళ్లి చేసుకున్నారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఆ ఇద్దరు మహిళల మధ్య పరిచయం ఏర్పడింది. అయితే భర్తలు తాగుబోతులు కావడంతో.. ఆ ఇద్దరు చాలా దగ్గరయ్యారు. తాగుబోతు భర్తల వల్ల ఇద్దరూ గృహహింసకు గురయ్యారు. ఆ బాధలు తట్టుకోలేక .. తమ మధ్య ఉన్న పరిచయాన్ని పరిణయంగా మార్చుకున్నారు. గుంజా అనే మహిళ.. పెళ్లి కుమారుడిలా మారింది. కవిత నుదిటిపై ఆమె సింధూరం పెట్టింది. దండలు మార్చుకున్నారు. గుడిలోనే ఏడు అడుగులు కూడా నడిచారు. తమ భర్తలు ఎప్పుడూ తాగి వచ్చి తమను వేధించేవారన్నారు. ఆ టెన్షన్ తట్టుకోలేక.. ప్రశాంతమైన ప్రేమ జీవితాన్ని గడపాలనుకుంటున్నట్లు ఆ మహిళలు తెలిపారు. ఓ జంటగా గోరఖ్‌పూర్‌లో జీవిస్తామన్నారు. త్వరలో ఓ ఇళ్లు అద్దెకు తీసుకోనున్నారు. చాలా సాదాసీదాగా పెళ్లి జరిగినట్లు ఆలయ పూజారి ఉమా శంకర్ పాండే తెలిపారు.

## రవాణా రంగా డ్రైవర్ల సమస్యలు పార్లమెంట్లో ప్రస్తావించాలి.



**కర్నూలు ప్రతినిధి జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్)** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మోటార్ ఆక్ట్ సవరణ బిల్లు లో భాగంగా అధిక చలానాలు జరిమానాలు జైలు శిక్షలు భారీగా అమలవుతున్న మోటార్ యాక్టర్ సవరణ బిల్లును తక్షణమే రద్దు చేసేలా జరగబోయే పార్లమెంట్ సమావేశాల్లో చర్చించాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్, ఆటో కార్మిక సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో స్థానిక పార్లమెంట్ సభ్యులు నాగరాజు కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్ జిల్లా ఉపాధ్యక్షులు బి రాధాకృష్ణ కార్యదర్శి మెహమూద్ నగర అధ్యక్షులు ఎస్ హుస్సేన్ వలి ఉపాధ్యక్షులు మాలిక్ భాషలుమోటార్ ఆక్ట్ సవరణ బిల్లు పార్లమెంట్లో ఆమోదం పొందడం ఈ యొక్క బిల్లును అన్ని రాష్ట్రాలు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించడం అనేక రాష్ట్రాలు ఈ బిల్లులో కార్మికులు ఇబ్బంది పడతారని చాలా రాష్ట్రాలు ఈ బిల్లును అమలు చేయకపోగా కొన్ని రాష్ట్రాల మాత్రమే అందులో మన రాష్ట్రం కూడా ఈ బిల్లును వేగవంతంగా అమల్లోకి తీసుకురావడం వల్ల ఈ బిల్లులో బాగా జీవో నెంబర్ 21 ద్వారా అధిక చలానాలు జరిమానాల చలానాధలు విపరీతంగా పెరిగిపోయాయని గ్రీన్ టాక్స్ పేరుతో వేలాది రూపాయలు వాహన యజమానులు చెల్లించాల్సి వస్తుందని ఇదేకాక,భారత న్యాయ సంహిత సెక్షన్ 106-1/2. అమలులోకి రావడం వల్ల ఏ చిన్న ప్రమాదం డ్రైవర్ చేసిన ఐదు సంవత్సరాలు జైలు శిక్ష ఐదు లక్షల రూపాయలు జరిమన విధించేలా చట్టం రూపొందించారని దీనివల్ల డ్రైవర్లు జైలు పాలు వారి కుటుంబాలు రోడ్లపాలు అవుతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారుఅలాగే రాష్ట్ర ప్రభుత్వం ఏ టి ఎస్ పేరుతో వాహనాల ఫిట్నెస్ పరీక్షలను ప్రైవేటు సంస్థలకు అప్పచెప్పే ప్రక్రియను తక్షణమే నిలిపివేసి పాత పద్ధతిలోనే ఎఫ్సీలు చేసేలా చూడాలని వారు ఏం పిన్ని కోరారు. లక్షలాదిగా ఉన్న డ్రైవర్లకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదు పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాదా బీమా పెన్షన్ లాంటి సౌకర్యాలు ప్రభుత్వాలు కల్పించడం లేదు డ్రైవర్ల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించడం లేదు అలాగే పెట్రోల్ డీజిల్ జిఎస్టి పరిధిలోకి తీసుకొస్తే యజమానులకు కొంతైనా ఊరట ఉంటుందనివారన్నారు పై డిమాండ్లపై పార్లమెంట్లో ప్రస్తావించి రవాణా రంగాన్ని ఆదుకోవాలని. వారు ఎంపీ ని కోరారు. ఎంపీ నాగరాజు మాట్లాడుతూ పై సమస్యలన్నీ పార్లమెంట్ జీరో అవర్ లో ప్రస్తావించి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తారని వారు హామీ ఇచ్చారు..

## ఫీల్డ్ అసిస్టెంట్ ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి
### కుటుంబానికి 30 లక్షలు ఎక్స్రేషియా చెల్లించాలి




కర్నూలు ప్రతినిధి జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్) ఆలూరు మండలం అరికెర గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ ను హత్య చేసిన కఠినంగా శిక్షించాలని కుటుంబానికి 30 లక్షలు ఎక్స్రేషియా చెల్లించాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని సి.ఐ.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజిబాబు డిమాండ్ చేశారు. ఏపీ గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేష్ గౌడ్ అధ్యక్షతన స్థానిక కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా చేశారు . ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్నను హత్య చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని అన్నారు ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఫీల్డ్ అసిస్టెంట్ లను బెదిరించడం బలవంతంగా రాజీనామాలు చేయించడం జరిగిందని నేడు ఏకంగా హత్యలు చేసే వరకు వెళ్లారని విమర్శించారు ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్న హత్యకు కూటమి ప్రభుత్వ నాయకులే బాధ్యత వహించాలని కోరారు ఈరన్న కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవాలని 30 లక్షల రూపాయలు ఎక్స్రేషియా వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగము ఇవ్వాలని కోరారు. ఇప్పటివరకు బలవంతంగా రాజీనామాలు చేయించిన వారందరినీ తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు ఇటువంటి చౌకబారు చర్యలకు స్వస్తి పలకాలని లేదంటే జిల్లా వ్యాప్తంగా ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ నాయకత్వంలో ఆందోళనకు సిద్ధమవుతామని తెలిపారు ప్రభుత్వం మారినప్పుడల్లా చిరు ఉద్యోగులు మారాలనే ఆలోచన నుండి కూటమి ప్రభుత్వ నాయకులు బయటకు రావాలని లేదంటే ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు .ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ జిల్లా నాయకులు బొజ్జ ప్ప, దేవేంద్ర ,వీర రాజు ,వీరన్న ,సురేంద్ర, మునిస్వామి, అభి బ్ ,హనుమంతు, కృష్ణ కుమార్ ,మెహబూబ్ ,మహదేవ్ రామాంజనేయులు, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చెలిమిళ్ళ- పాములపాడు గ్రామాల మధ్యన నిర్మాణం జరుగుతున్న
## నేషనల్ హైవే అండర్ బ్రిడ్జి హైట్ పెంచాలని నిరసన

**పాములపాడు- చేలిమిల్ల గ్రామాల మధ్యలో జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణం పనులను అడ్డుకున్న సిపిఎం పార్టీ నాయకులు, గ్రామాల ప్రజలు**



పాములపాడు జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్ ): -పాములపాడు-చెలిమిళ్ళ గ్రామాల మధ్యన నేషనల్ హైవే 340సి అండర్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని, దానికి సంబంధించి 15.5 అడుగుల నిర్మాణం జరుగుతుందని సిపిఎం పార్టీ మరియు 36 గ్రామాలకు సంబంధించిన ప్రజలు నిర్మాణంలో (5 ఫిట్స్) హైట్ ఐదు అడుగుల పెంచాలని పనులను అడ్డుకున్నారు. దీనికి సంబంధించిన కాంట్రాక్టర్ పుట్టా. సుధాకర్ కుమార్ నేను హైట్ పెంచను మీరు ఏమైనా చేసుకోండి అని నిర్లక్ష్యంగా మాట్లాడడం జరిగింది. కనుక నేషనల్ హైవే పనులను ప్రజా సంఘాల నాయకులు,ప్రజలు అడ్డుకోవడం జరిగింది. బ్రిడ్జి డిజైన్ మార్చుకొని మార్పు చేయాలని చెప్పేసి కోరుతున్నామని, ఒప్పుకోకపోతే పనులు ఆఫ్ చేస్తామని, చెలిమిల్ల గ్రామ సర్పంచ్ కోట్ల.చంద్రారెడ్డి,మండల కో ఆప్టెడ్ మెంబర్- సయ్యద్. ముర్తుజాఅలి, దుగపూట.వెంకటేశ్వర రెడ్డి, గౌండ నాయకుడు అన్వర్ భాష, రైతు రామకృష్ణ,మైనార్టీ నాయకుడు మహమ్మద్ ఘని, సిపిఎం పార్టీ నాయకులు టీ.వెంకటేశ్వరరావు, మేకల.రాజు, రామ్మూర్తి,రంగస్వామి, వికలాంగులు సంఘం అధ్యక్షుడు- కె ఎన్ వి.ప్రభాకర్,తదితరులు కాంట్రాక్టర్ కు, హైవే అధికారులకు హెచ్చరించారు.

## అద్దెకు గ్రామ పంచాయతీ ట్రాక్టర్

**ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శిలు**
**జిల్లా కలెక్టర్ స్పందించాలి అంటున్న గ్రామస్తులు**



**దేవనకొండ జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్) :** ప్రభుత్వం హరితహారాన్ని కాపాడాలని గ్రామాలకు ఒక నీటి ట్యాంకర్ ఇచ్చిన సంగతి విధేయత కానీ ప్రభుత్వం తెచ్చిన పథకము అభాష్పాలవుతుంది కర్నూల్ జిల్లా దేవనకొండ మండలంలో కొన్ని గ్రామలలో హరితహారం, పల్లె ప్రకృతి వనం లాంటి మొక్కలకు ట్యాంకర్ ద్వారా నీరు సరఫరా చేసేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన, ట్రాక్టర్ నేడు ప్రైవేట్ పనులలో బిజీగా ఉన్నాయి. గ్రామ పంచాయతీ నిధులతో కొన్న ట్రాక్టరే కదా అని కొందరు తమ సొంత ట్రాక్టర్లా భావిస్తున్నట్లుంది. తాము ఏమి చేసినా నడుస్తుంది అని కొందరు, పంచాయతీ కార్యదర్శి ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. ప్రభుత్వ వనరులను ఉపయోగించి సొమ్ము చేసుకునే ప్రయత్నం, కొంత బంధు ప్రీతి చూపిస్తున్న సంఘటన దేవనకొండ మండలంలో చోటు చోటుచేసుకుంది. గ్రామ పంచాయతీకి చెందిన ట్రాక్టర్ ప్రైవేట్ వ్యక్తి కి చెందిన ఓ వ్యక్తి వ్యక్తిగత విషయాలకు వాడుతున్నారు. మొక్కల సంరక్షణకు వాటర్ నీటి ట్యాంకులతో నీరు పోస్తూ పచ్చదనాన్ని పెంపొందాల్సిన వారే ఇలా చేస్తున్నారు అయితే అందుకు భిన్నంగా మండలంలో సొంత పనులకు ఉపయోగి స్తుండడం. దీనికి స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి సహకరించడం కొసమెరుపు. ప్రభుత్వం యంత్రాలను స్వంత పనులకు అదే విధంగా ప్రైవేట్ పనులకు వాడుకొని సొమ్ము చేసుకుంటున్న పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాల ని గ్రామస్థులు కోరుతున్నారు.

# ఘనంగా నంద్యాల జిల్లా దివ్యాంగుల క్రీడలు

## దివ్యాంగుల అభివృద్ధికి సహాకరిస్తాం: డాక్టర్ దస్తగిరి రెడ్డి క్రీడలలో ఉత్సాహంగా పాల్గొన్న దివ్యాంగులు.

నంద్యాల జనవరి 25( రిపబ్లిక్ న్యూస్):
. ఎంపికైన వారు ఫిబ్రవరి 2 గుంటూరులో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు నంద్యాల పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, గురు రాఘవేంద్ర విద్యాసంస్థల సహకారంతో శనివారం స్థానిక శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ మైదానంలో జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పి. దస్తగిరి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడలను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రత్యేకంగా క్రీడలు నిర్వహించడం ప్రశంసనీయమని, అందులో తమ పాలుపంచుకోవడం సంతోషకరమని అన్నారు. భవిష్యత్తులో కూడా దివ్యాంగుల క్రీడలకు, దివ్యాంగ విద్యార్థులు ఉద్యోగ సాధనలో తన సహకారాన్ని కొనసాగిస్తానని ప్రకటించారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ 100, 200, 400 మీటర్ల పరుగు పందాలు, లాంగ్ జంప్ ,జావలిన్, షాట్ పుట్ అంశాలలో పోటీలు జరుగుతాయని, శారీరక , మానసిక,కంటి చూపు, మరుగుజ్జ దివ్యాంగులు వివిధ వైకల్య క్యాటగిరిలలో పాల్గొంటారని తెలిపారు. విజేతలుగా నిలిచిన వారిలో ఎంపికైన వారు ఫిబ్రవరి రెండవ తేదీ గుంటూరులో జరగనున్న రాష్ట్రస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలలో జిల్లా తరఫున పాల్గొంటారని తెలిపారు. నంద్యాల పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.పి.వి. రమణయ్య, కోఆర్డినేటర్ హనీఫ్ ఖాన్ నిర్వహణలో గురు రాజా వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, చిరంజీవి రెడ్డి , సుబ్బారావు,తిరుపతి రెడ్డి, సందీప్, శశి,పోటీలు నిర్వహించారు. ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్ రోహిణి, డాక్టర్ శివబాలిరెడ్డి, డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి క్రీడాకారులకు వైద్య సహకారం అందించారు. పోటీల అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవం లో డాక్టర్ దస్తగిరి రెడ్డి పాల్గొని విజేతలకు పతకాలు అందజేశారు. క్రీడలలో పాల్గొన్న దివ్యాంగులకు గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ షావలి రెడ్డి భోజన వసతి ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటరావు, నంద్యాల పారా స్పోర్ట్స్ ఉపాధ్యక్షులు ఫక్రుద్దీన్, సంయుక్త కార్యదర్శి మధుబాబు,కోశాధికారి ఆలా మధు, వికలాంగుల హక్కుల సంఘం నాయకులు మస్తాన్ వలి, స్పందన అంధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్, సక్యం దివ్యాంగుల సంస్థ నిర్వాహకులు సుబ్బారావు, రాజశేఖర్, దివ్యాంగులు అధిక సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు.



క్రీడలలో విజేతలుగా నిలిచిన దివ్యాంగులతో డాక్టర్ దస్తగిరి రెడ్డి, డాక్టర్ రవి కృష్ణ , పారా స్పోర్ట్స్ సంఘం కార్యదర్శి రమణయ్య తదితరులు

### జిల్లాస్థాయి క్రీడా పోటీలలో ప్రతిభ చూపిన దివ్యాంగులు:

మరుగుజ్జు దివ్యాంగ విద్యార్థి గౌతమ్ నరసింహుడు జావలిన్ ,షాట్ పుట్ లో, శారీరక దివ్యాంగ క్రీడాకారుడు భరత్ లాంగ్ జంప్, 100 మీటర్స్ పరుగు పందెం ,షాట్ పుట్, జావలిన్ లలో నాలుగు పతకాలు, హనీఫ్ ఖాన్, నబి రసూల్ ,దుర్గారావు ,కిరణ్, కంటి చూపు దివ్యాంగులలో శ్రీకాంత్, విశ్వనాథ్ ,సోమేశ్వర రెడ్డి, మహేష్ ,సురేష్ ప్రతిభ కనబరిచి పతకాలు అందుకున్నారు.

# బాలికలు అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి ఎదగాలి

**: డాక్టర్ రవి కృష్ణ -ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవ వక్తృత్వ పోటీలు.**
**ఉపన్యాస ప్రతిభ చూపిన 150 మంది బాలికలు - విజేతలకు బహుమతుల ప్రదానం.**



జాతీయ బాలిక దినోత్సవ వక్తృత్వ పోటీ విజేతలకు బహుమతులు అందజేస్తున్న వైద్యులు

నంద్యాల జనవరి 25( రిపబ్లిక్ న్యూస్) :
జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకుని ఐఎంఏ నంద్యాల మిషన్ పింక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో బాలికల ఆత్మగౌరవం అంశంపై ఆంగ్ల, తెలుగు భాషలలో నిర్వహించిన పాఠశాల స్థాయి వక్తృత్వ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. మిషన్ పింక్ హెల్త్ విభాగం అధ్యక్షురాలు డాక్టర్ నెరవాటి అరుణకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు ,రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, రామకృష్ణ విద్యా సంస్థల మేనేజర్ ప్రగతి ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు, జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ ,డాక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి ఎదగాలని అప్పుడే దేశం, సమాజం పూర్తిస్థాయి లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. బాలికల అంకితభావం,పట్టుదల, క్రమశిక్షణ వివిధ రంగాల్లో అధిక శాతం బాలికలే విజేతలుగా నిలవడానికి దోహదం చేస్తున్నాయన్నారు. బాలికలను చదువులో, క్రీడలలో,సాంస్కృతిక పోటీలలో తల్లిదండ్రులు, విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. బాలికలు కూడా వచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకుని ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థానానికి చేరుకోవడానికి కృషి చేయాలని కోరారు. వక్తృత్వ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన నరేష్ బాబు ,నరేంద్ర, శేష ఫణి ,ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ వివిధ పాఠశాలలకు చెందిన 150 మంది బాలికలు అంశంపై పూర్తిస్థాయి అవగాహనతో మంచి భాషను ఉపయోగిస్తూ చక్కటి ఉపన్యాస ప్రతిభను కనపరిచారని, ఈ విధమైన పోటీల్లో పాల్గొనడం ద్వారా వారి ప్రతిభను మరింత మెరుగు పరచుకోవడానికి ఆస్కారం ఏర్పడుతుందని, భావవ్యక్తీకరణ ఇనుమడిస్తుందని తద్వారా వారు ఎంచుకున్న రంగంలో ఎదగడానికి దోహదం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల మహిళా వైద్యుల విభాగం నాయకులు డాక్టర్ నాగమణి ,డాక్టర్ కల్పన ,డాక్టర్ నర్మద , డాక్టర్ లక్ష్మీబాయి, డాక్టర్ నాగరేఖ,డాక్టర్ సుసుమా, డాక్టర్ అనూష తదితరులు పాల్గొన్నారు.

### వక్తృత్వ పోటీ విజేతలు

ఆంగ్లంలో శ్రీ గురు రాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన కాత్యాయని, హన్సిక రెడ్డి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించగా, శ్రీ శాంతినికేతన్ పాఠశాలకు చెందిన సుహానా తృతీయ స్థానం ,సంకల్ప్ ఒలింపియాడ్ పాఠశాలకు చెందిన ఉజ్వల, గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన రేచల్ స్పెషల్ జూరి బహుమతులు అందుకున్నారు. తెలుగులో శ్రీ లక్ష్మీ ఇంగ్లీష్ మీడియం స్కూలుకు చెందిన మౌనిక ప్రథమ స్థానం, గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ కి చెందిన విహారికా ద్వితీయ స్థానం ,గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన జగదీశ్వరి తృతీయ స్థానం సాధించగా, శాంతినికేతన్ స్కూల్ కు చెందిన వీక్ష, శ్రీ శారదా విద్యాపీఠం పాఠశాలకు చెందిన ఇందిరా స్పెషల్ జూరీ బహుమతులు అందుకున్నారు.

# అమరావతి కి 60 వేల కోట్ల అప్పు అవసరమా??

**చింతామోహన్,కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు**



అమరావతి జనవరి 25 రిపబ్లిక్ న్యూస్

అప్పు చేసి పప్పు కూర చేస్తున్నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. అడ్కో నుంచి 11 వేల కోట్ల రూపాయలు, 9% వడ్డీతో 15 సంవత్సరాల కాల పరిమితితో చెల్లించేలా ఒప్పందం చేసుకున్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి వడ్డీ, అసలు లో కొంత చెల్లించేలా అంగీకారం కుదిరింది.కర్నూలు పరిస్థితే అమరావతికి వస్తుందేమోనని నా అనుమానం. 1953లో మద్రాస్ రాష్ట్రం నుంచి ఆంధ్ర రాష్ట్రం వేరు పడ్డప్పుడు, ఆచార్య రంగా తరిమెల నాగిరెడ్డి తిరుపతిని రాజధాని చేయాలని కోరారు. సంజీవరెడ్డి కర్నూలుకు తెచ్చాడు. మళ్లీ ఆయనే హైదరాబాద్ అన్నాడు. సరేనని అందరం ఒప్పుకున్నాము.హైదరాబాదు నుంచి నా మిత్రుడు చంద్రబాబు నాయుడు తుళ్లూరుకు తీసుకెళ్లాడు. నా మిత్రుడు కుమారుడు జగన్మోహన్ రెడ్డి వచ్చి, మూడు రాజధానులన్నాడు.ఇప్పుడు చంద్రబాబు అమరావతి అభివృద్ధి పేరుతో ప్రపంచ బ్యాంక్, జర్మనీ, అడ్కో నుంచి అప్పులు చేసి రాష్ట్ర ప్రజలను ఏం చేయాలనుకుంటున్నాడు?? ప్రజల నెత్తిన ఇప్పుడున్న అప్పులు చాలదా?? నేను తిరుపతి రాజధానంటే నా చేతులు కట్టేశారు. జరుగుతున్న పరిణామాలను చూస్తూ సైలెంట్ గా ఉంటున్నాను. బ్రహ్మంగారు చెప్పిన మాటలు ఏదో ఒక రోజు నిజమవుతుందని నేను నమ్ముతున్నాను.అమరావతికి నిధులు గ్రాంటుగా ఇవ్వాలని విభజన చట్టంలో ఉంది. చంద్రబాబు నాయుడు, మోడీని ఎందుకు గట్టిగా అడగలేక పోతున్నాడు?? అప్పులు ఎందుకు తెస్తున్నాడు??నేను నిన్న ఉదయం నుంచి, రాత్రి వరకు కర్నూలు జిల్లా మొత్తం తిరిగాను. కర్నూలు జిల్లాలో అభివృద్ధే కనిపించలేదు. మా విజయభాస్కర్ రెడ్డి రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఉండి, కర్నూలు జిల్లాకు ఏం చేశాడు?? పక్క జిల్లాకు చెందిన వైయస్ రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు నాయుడు ఇద్దరూ కర్నూలు జిల్లాకు చేసిందేమిటి?? సంగమేశ్వరం వెళ్లాను నేను. లోకేషన్ అద్భుతంగా ఉంది. నాకు అక్కడే గుడిసేసుకుని, ఉండాలనిపించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్కసారి ఆ ప్రాంతాన్ని పరిశీలించి, టూరిస్ట్ స్పాట్ గా, అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. సంగమేశ్వరం వద్ద తీగల బ్రిడ్జి వద్దు. అక్కడ ఆనకట్ట కట్టి, రాయలసీమ ప్రాంతాలను సస్యశ్యామలం చెయ్యండి. పోలవరం ప్రాజెక్టు పాలిటీషన్లకు వరంగా మారింది. కాంట్రాక్టర్లు, పొలిటికల్ లీడర్లకు ఆదాయ వనరుగా ఈ ప్రాజెక్టు నిలిచింది. అందుకే అంచనాలు పెంచుకుంటూ పోతున్నారు. రాయలసీమ జిల్లాల అభివృద్ధికి ఒక్కో జిల్లాకు పదివేల కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను.విశాఖ ఉక్కు పై కార్పొరేట్ల కన్ను పడ్డది. రియల్ ఎస్టేట్ చేసుకోవాలని అనుకుంటున్నారు.కొందరు బిజెపి నాయకులు బ్రోకరైజ్ కూడా చేశారు. కేంద్ర క్యాబినెట్లో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటు పరం చేయబోమని తీర్మానం చేసి, ప్రకటన చేయాలి.

# కమ్యూనిస్టు నాయకులను దూషించిన లలిత కళా సమితి అధ్యక్షులు పత్తి ఓబులయ్య ను అరెస్టు చేయాలి : సిపిఐ

కర్నూలు ప్రతినిధి జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్)
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూల్ నగర సమితి ఆధ్వర్యంలో ఈరోజు లలిత కళా సమితి ముందర ధర్నా చేయడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమానికి అధ్యక్షులుగా నగర సహాయ కార్యదర్శి మహేష్ అధ్యక్షతన ధర్నా జరిగినది ఈ ధర్నా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప
నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల లోకి అడుగుపెట్టిన సందర్భంగా నిన్నటి రోజున అనగా 24/01/25 నాడు సాయంత్రం నాలుగు గంటల నుండి 9 గంటల దాకా లలిత కళా సమితిలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో కళాకారులను అభినందించే కార్యక్రమం లలిత కళా సమితిలో జరిగినది ఈ ఈ కార్యక్రమానికి సినీ డైరెక్టర్ బాబ్జి గారు కూడా ముఖ్య అతిథి హాజరైనారు
ఈ సందర్భంగా రాత్రి 9 గంటల సమయంలో




ప్రోగ్రాం పూర్తవుతున్న సందర్భంగా డాన్స్ నృత్యం చేసిన అమ్మాయి కళ్ళు తిరిగి కింద పడడంతో కార్యక్రమంలో పాల్గొన్నవారు హుటాహుటిన అమ్మాయిని హాస్పిటల్ కు తరలించడం జరిగినది ఈ సమయంలో లలిత కళా సమితి అధ్యక్షులు పత్తి ఓబులయ్య గారు వచ్చి అక్కడ ప్రోగ్రాం నిర్వహిస్తున్న సిపిఐ నాయకులను నానా దుర్భాషలాడినాడు ఎందుకు అలా మాట్లాడుతున్నావ్ అని అడిగిన సిపిఐ నగర



కార్యదర్శి రామకృష్ణారెడ్డి నీ నోటితో చెప్పుకోలేని విధంగా కమ్యూనిస్టులో అందరూ పనికిమాలిన నాయనలే మీకు ఎప్పుడు కూడా హాలు ఇవ్వకూడదు ఇంకొక పారి మా హాల్లోకి అడుగుపెడితే మిమ్మల్ని అందరిని తంతాను అని చెప్పి బెదిరించడం జరిగినది ఈ సందర్భంగా పత్తి ఓబులయ్య మాటలను ఖండిస్తూ దుర్భాషలాడిన పత్తి ఓబులయను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు గత 15 20 సంవత్సరాలుగా లలిత కళా సమితి సంస్థకు అధ్యక్షుడిగా ఉండి లలిత కళా సమితి క్రింద ఉన్న దాదాపు 20 షాపుల నుండి వస్తున్న బాడుగులను ఎవరికి లెక్కలు చెప్పకుండా అన్ని కూడా దొంగ లెక్కలు చూపిస్తూ డబ్బులు అన్ని కూడా కాజేస్తున్నాడని ఒక్క కళాకారుడు చనిపోయిన సంస్థ నుండి ఒక్క రూపాయి కూడా సహాయం చేసిన దాఖలాలు లేవని అక్రమంగా సంపాదించిన డబ్బుతో హైదరాబాదులో పెద్ద పెద్ద భవంతులు కట్టుకున్నాడని ఇలాంటి అవినీతిపరుడు ని తక్షణమే అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని కమ్యూనిస్టు నాయకులను దూషించిన పత్తి ఓబులయ్య ను అరెస్టు చేయాలని అలాగే సోమవారం రోజు ప్రజాదర్బార్లో కలెక్టర్ కలిసి లలిత కళా సమితి అధ్యక్షుడిగా ఉన్న పత్తి ఓబులయ్యను తొలగించాలని ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలో జరిగిన అవినీతి అక్రమాల పైన లావాదేవీల పైన సమగ్ర విచారణ చేయించాలని కలెక్టర్ దృష్టికి కూడా సోమవారం రోజు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని వారన్నారు ధర్నా అనంతరం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో పత్తి ఓబులయ్య పైన ఫిర్యాదు చేయడం జరిగినది .సిఐ గారితో మాట్లాడుతూ తక్షణమే సిపిఐ నాయకులను దూషించి దుర్భాషలాడిన పత్తి ఓబులయ్యను అరెస్టు చేయాలని వారి సందర్భంగా సిఐ గారితో మాట్లాడి ఫిర్యాదు పత్రాన్ని సిఐ అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శిలు జి చంద్రశేఖర్ డి శ్రీనివాసరావు ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు నగర కార్యవర్గ సభ్యులు బిసన్న ఈశ్వర్ సోమన్న ఎఐటియుసి ఆటో యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు కిట్టు రాము ఈశ్వర్ రెడ్డి గణేషు నాగరాజు %ఖుఅంట% నగర అధ్యక్షులు అభి దప్పు కళాకారులు మాణిక్యం బద్రి శేషు శీను మళ్లీ దళిత హక్కుల పోరాట సమితి నగర కార్యదర్శి కుమార్ రాజా అశోక్ ప్రసాద్ మహేష్.మహిళా సమాఖ్య నగర నాయకులు సులోచనమ్మ సోఫియా కల్లూరు విజయ వెంకటేశ్వరమ్మ మరియు మహిళలు సిపిఐ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రాజమౌళి ప్రాజెక్టు షురూ

టాలీవుడ్ దర్శక దిగ్గజం ఎస్.ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా రానున్న విషయం తెలిసిందే. అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు పట్టాలెక్కుతుందా అని అటు బాబు ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ తెగ ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటుంది. ఈ నేపథ్యంలో మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకున్నారు దర్శకుడు రాజమౌళి. ఈ మూవీ షూటింగ్ స్టార్ట్ అయినట్లు చెబుతూ.. ఒక వీడియోను విడుదల చేశాడు రాజమౌళి. ఈ వీడియోలో సింహాన్ని (మహేశ్ బాబుని) ఎటు వెళ్లకుండా బోన్‌లో లాక్ చేసినట్లు పాస్‌పోర్ట్ చూపిస్తున్న వీడియో విడుదల చేశారు. దీనికి 'క్యాప్చర్' అనే క్యాప్షన్ పెట్టారు. అయితే ఈ వీడియోతో తాజాగా ఈ మూవీ పట్టాలెక్కబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ సినిమాలో ప్రియాంక చోప్రా కథానాయికగా ఫిక్స్ అయినట్లు తన పోస్ట్‌తో ఖరారు చేసింది. మరోవైపు ఈ వీడియోపై మహేశ్ బాబు, ప్రియాంక చోప్రా స్పందించారు. మహేశ్ బాబు స్పందిస్తూ.. ఒక్కసారి కమిట్ అయితే నా మాట నేనే వినను పోకిరిలోని డైలాగ్‌ను కామెంట్ చేశారు. ప్రియాంకచోప్రా స్పందిస్తూ.. ఫైనల్లీ అంటూ రాసుకోచ్చింది. అడ్వెంచర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే కథతో వస్తుంది.

## రాజాసాబ్‌లో నా పాత్రను
# ఊహించలేరు



నిధి అగర్వాల్.. ప్రస్తుతం రెండు బడా సినిమాల్లో హీరోయిన్‌గా చేస్తుంది. ఈ అమ్మడు ఇప్పటివరకు చేసిన సినిమాల్లో ఒకే ఒక్క హిట్ అందుకుంది. సవ్యసాచి సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. కానీ ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఆతర్వాత మరోసారి అక్కినేని హీరో అఖిల్ తో జతకట్టింది. అఖిల్ హీరోగా నటించిన మిస్టర్ మజ్ను సినిమాలో హీరోయిన్ గా చేసింది కానీ ఈ సినిమా కూడా దారుణంగా నిరాశపరిచింది. ఈ సినిమా ఫ్లాప్ అవ్వడంతో అమ్మడి కెరీర్ కష్టమే అని అనుకున్నారు కొందరు. కానీ అదే టైం లో గ్లామర్ గేట్లు ఎత్తేసింది ఈ భామ. పూరిజగన్నాథ్ డైరెక్షన్ లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో భారీ హిట్ అందుకుంది. ఈ సినిమాలో నటనతో పాటు తన అందంతోనూ ప్రేక్షకులను కవ్వించింది ఈ వయ్యారి. ఆతర్వాత తిరిగి ఫ్లాప్స్ పలకరించాయి. వరుస ఫ్లాప్స్ తో సతమతం అవుతున్న ఈ అమ్మడు ఇప్పుడు రెండు బడా సినిమాలను లైనప్ చేసింది. వాటిలో ఒకటి ప్రభాస్ హీరోగా నటిస్తున్న రాజా సాబ్, మరొకటి హరిహరవీరమల్లు. తాజాగా నిధి ప్రభాస్ సినిమా గురించి మాట్లాడుతూ.. ప్రేక్షకులు ఎక్కువగా నా నుంచి గ్లామర్ పాత్రలు ఆశిస్తారు. నేను కూడా అలాంటి పాత్రలే ఎక్కువగా చేస్తానని భావిస్తారు. రాజాసాబ్‌తో ప్రజలు నాపై ఉన్న ఈ అభిప్రాయాన్ని మార్చుకుంటారని చెప్పుకొచ్చింది. రాజాసాబ్ సినిమాలో నా పాత్ర అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఇందులో నా పాత్రను ప్రేక్షకులు ఊహించలేరు అని చెప్పుకొచ్చింది నిధి అగర్వాల్.



# తిరుమలను దర్శించుకున్న నితిన్

టాలీవుడ్ నటుడు నితిన్ శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ దర్శన సమయంలో కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకొన్నారు. తన కొడుకుతో మొదటిసారి ఆలయానికి వచ్చిన నితిన్ కుటుంబ సభ్యులను ఆలయ అర్చకులు ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అందచేశారు. ఆలయం వెలుపల హీరో నితిన్‌ను చూడటానికి, వారితో ఫోటోలు దిగడానికి భక్తులు ఉత్సాహం చూపారు. తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనానికి 9 కంపార్టుమెంట్లలో వేచియుండగా, టోకెన్లు లేని భక్తులకు 10 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 57,655 మంది భక్తులు దర్శించుకోగా 20,051 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా రూ. 2.73 కోట్లు ఆదాయం వచ్చిందని తెలిపారు.




# 'గాంధీ తాత చెట్టు'టీమ్‌ను అభినందించిన చరణ్

**చరణ్ మేకోవర్ చూసి అభిమానులు ఫిదా**
**నెట్టింట వైరల్‌గా మారిన చరణ్ న్యూలుక్**




ప్రముఖ కథానాయకుడు రామ్‌చరణ్ ప్రస్తుతం 'ఉప్పెన' దర్శకుడు బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఓ చిత్రంలో నటిస్తున్నాడు. పల్లెటూరిలో జరిగే స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో జరిగే పీరియాడిక్ కథగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. జాన్వీ కపూర్ నాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో రామ్‌చరణ్ క్రీడాకారుడిగా ఓ విభిన్నమైన లుక్‌లో కనిపిస్తాడని తెలిసింది. ఆయన గత కొద్ది రోజులుగా ఈ లుక్‌కు సంబంధించిన మేకోవర్‌లో ఉన్నాడు. అయితే 'గేమ్ ఛేంజర్' విడుదల తరువాత చరణ్ ఎటువంటి ఈవెంట్‌కు హాజరు కాలేదు. అయితే తాజాగా రామ్‌చరణ్ లేటెస్ట్ లుక్ బయటికొచ్చింది. ప్రముఖ దర్శకుడు సుకుమార్ కూతురు సుకృతి బండ్రెడ్డి నటించిన 'గాంధీ తాత చెట్టు' ఈ శుక్రవారం విడుదలైంది. ఈ సినిమాకు మంచి స్పందన వస్తుండటం, ప్రత్యేకంగా ఈ చిత్రంలో లీడ్ రోల్‌లో యాక్ట్ చేసిన సుకృతికి ఆమె నటనకు మంచి ప్రశంసలు లభిస్తున్నాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రామ్‌చరణ్‌తో పాటు ఆయన సతీమణి ఉపాసన 'గాంధీ తాత చెట్టు' టీమ్‌తో పాటు సుకృతిని ప్రత్యేకంగా అభినందించారు. ఇక ఈ ఫోటోస్‌లో రామ్‌చరణ్‌ను చూసిన ఆయన అభిమానులు లుక్ అదిరిపోయింది అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



# ఇండస్ట్రీలో నెపోటిజం ఉంది

సిని పరిశ్రమలో నెపోటిజం (బంధు ప్రీతి) ఉందనే విషయాన్ని ఎవరైనా అంగీకరిస్తారు. ఎంతో మంది స్టార్ కిడ్స్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి సక్సెస్ అయ్యారు. మరికొందరు క్లిక్ కాలేక కనుమరుగయ్యారు. ఇదే అంశంపై టాలీవుడ్ హీరో మంచు విష్ణు మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సినీ పరిశ్రమలో నెపోటిజం ఉందనే విషయాన్ని తాను కూడా అంగీకరిస్తానని విష్ణు తెలిపారు. అయితే నెపోటిజం అనేది కేవలం ఎంట్రీకి మాత్రమే ఉపయోగపడుతుందని చెప్పారు. ట్యాలెంట్ ఉంటేనే జనాలు ఎంకరేజ్ చేస్తారని... లేకపోతే ఇండస్ట్రీలో నిలబడటం చాలా కష్టమని అన్నారు. మన కష్టం మీదే మన కెరీర్ ఆధారపడి ఉంటుందని చెప్పారు. తన తొలి సినిమా ఫ్లాప్ అయినప్పటికీ... తనలో ఏదో ట్యాలెంట్ ఉందని ఆడియన్స్ గుర్తించారని... తనను హీరోగా అంగీకరించారని తెలిపారు. అందువల్లే తాను ఇన్నేళ్లుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్నానని చెప్పారు. సినిమాల విషయానికి వస్తే సొంత బ్యానర్ లో మంచు విష్ణు 'కన్నప్ప' సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో విష్ణు, మోహన్ బాబుతో పాటు పలువురు స్టార్లు నటిస్తున్నారు. రెబల్ స్టార్ ప్రభాస్ కూడా ఈ సినిమాలో కనిపిస్తారు. భారీ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ చిత్రం ఈ ఏడాది ఏప్రిల్ లో విడుదల కాబోతోంది.

# ఎమర్జెన్సీ సినిమాకు బ్రిటన్ ఎంపీ మద్దతు



న్యూఢిల్లీ: బ్రిటన్‌లో ఎమర్జెన్సీ చిత్రం స్క్రీనింగ్‌ను కొందరు సిక్కులు అడ్డుకున్నారు. ఆ చిత్రం ప్రదర్శిస్తున్న థియేటర్ల వద్ద ఆందోళన నిర్వహించారు. దీంతో ఆ ఫిల్మ్ స్క్రీనింగ్‌ను రద్దు చేశారు. దీన్ని బ్రిటన్ ఎంపీ బాబ్ బ్లాక్‌మాన్ ఖండించారు. భావ స్వేచ్ఛను అడ్డుకోవడం సరికాదు అని ఆ కన్జర్వేటివ్ నేత యూకే పార్లమెంట్‌లో మాట్లాడారు. దానికి చెందిన వీడియోను కంగనా తన ట్విట్టర్‌లో పోస్టు చేసింది. తన చిత్రానికి బ్రిటన్ ఎంపీ మద్దతు పలికారని, కానీ భారతీయ రాజకీయవేత్తలు, ఫెమినిస్టులు మౌనంగా ఉన్నట్లు ఆమె ఆరోపించారు. ఎమర్జెన్సీ చిత్ర ప్రదర్శనను అడ్డుకున్న అంశంపై భారతీయ విదేశాంగ శాఖ.. బ్రిటన్‌తో చర్చించింది. విదేశాంగ శాఖ తమ అభ్యర్థనలను వెల్లడించింది. హారో వ్యూ సినిమా హాల్‌లో ఎమర్జెన్సీ ఫిల్మ్ స్క్రీనింగ్‌ను కొందరు ప్రో ఖలిస్తానీయులు అడ్డుకున్నారు. సుమారు 40 నిమిషాల సినిమా ముగిసిన తర్వాత.. మాస్కులు ధరించిన ఖలిస్తానీ మద్దతుదారులు ఆ ఫిల్మ్ ప్రదర్శన నిలిపివేశారు. చిత్రాన్ని తిలకిస్తున్న ప్రేక్షకుల్ని బెదిరించి బయటకు పంపించారు. దీన్ని ఎంపీ బాబ్ బ్లాక్‌మాన్ తప్పుపట్టారు. ఫిల్మ్ స్క్రీనింగ్‌ను వ్యతిరేకిస్తూ నిరసన ప్రదర్శన చేపట్టవచ్చు కానీ, ప్రాథమిక హక్కు అయిన భావ స్వేచ్ఛను అడ్డుకోవడం సరికాదన్నారు. బ్రిటన్‌లోని పలు సినిమా హాళ్లలో ఎమర్జెన్సీ చిత్ర ప్రదర్శనను నిలిపివేసిన అంశాన్ని పరిశీలించామని విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌దీర్ జైస్వాల్ తెలిపారు. భావ స్వేచ్ఛ, భావ ప్రకటనను వేరుగా చూడరాదన్నారు. చిత్ర ప్రదర్శనను అడ్డుకున్న వారిపై బ్రిటన్ సర్కారు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమర్జెన్సీ చిత్రాన్ని సిక్కుల వ్యతిరేక చిత్రంగా భావిస్తున్నామని సిక్కు ప్రెస్ అసోసియేషన్ ఓ ప్రకటనలో పేర్కొన్నది.

# కర్నూలు నగరానికి గణతంత్ర దినోత్సవ శోభ



**కర్నూల్ ప్రతినిధి జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు నగరానికి గణతంత్ర దినోత్సవ శోభ వచ్చింది. జిల్లా పోలీసు కార్యాలయంలోని పోలీసు పెరేడ్ మైదానంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరగనున్నాయి. దీంతో నగరంలోని కొండారెడ్డి బురుజు, ఆర్.ఎస్. రోడ్డు కూడలి మరియు ఇతర ప్రాధాన కూడల్ల వద్ద నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలిపే విధంగా శకటాలను పోలీసు పెరేడ్ మైదానంలో అధికారులు ప్రదర్శించనున్నారు.






# జిల్లా కలెక్టర్ కు రాష్ట్రస్థాయి ఉత్తమ ఎలక్ట్రోరల్ అవార్డు



నంద్యాల ప్రతినిధి, జనవరి 25, రిపబ్లిక్ న్యూస్ :- లి2024వ సంవత్సరంలో గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఎన్నికల నిర్వహణలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన ప్రస్తుత నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయానంద్ రాష్ట్రస్థాయి అవార్డును, ప్రశంశ పత్రాన్ని బహుకరించారు. శనివారం అమరావతిలో నిర్వహించిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో అవార్డును ప్రధానం చేశారు. 2024 సాధారణ ఎన్నికలలో అత్యుత్తమ విధులు నిర్వహించిన గుంటూరు జిల్లా అప్పటి జాయింట్ కలెక్టర్, మంగళగిరి రిటర్నింగ్ అధికారి ప్రస్తుత జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి కి ఉత్తమ అవార్డు లభించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారిని పలువురు అభినందించారు.

# రాజ్యాంగ ప్రాముఖ్యత పై అవగాహన

## - ఎస్.డి.పి.ఓ జావలి ఆల్ఫోన్సా






నంద్యాల క్రైం, జనవరి 25, (రిపబ్లిక్ న్యూస్): రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం, రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఎస్.డి.పి.ఓ ఎం.జవాలి ఆల్ఫోన్సా పర్యవేక్షణలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలు గురురాజ స్కూల్ యాజమాన్యంతో కలిసి సమన్వయంతో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో 1000 మందికి పైగా విద్యార్థులు పాల్గొనగా, రోడ్ సేఫ్టీ, రాజ్యాంగ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశంగా ఉంచారు. కార్యక్రమం ద్వారా రోడ్లపై బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందించడం, ప్రమాదాలను నివారించడం, ట్రాఫిక్ నియమాలను పాటించడంలో ప్రజల పాత్రను తెలియజేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. కార్యక్రమంలో భాగంగా, నంద్యాల పట్టణంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసు అధికారులు కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ప్రజల దృష్టిని ఆకర్షించడంతో పాటు రోడ్ సేఫ్టీపై ప్రజల్లో అవగాహన కలిగించింది. ర్యాలీలో విద్యార్థులు స్లోగన్లు పలుకుతూ, రోడ్డు భద్రత, రాజ్యాంగంపై సందేశాలు ప్రసారం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ బి.మల్లికార్జున గుప్త, 2 టౌన్ సిఐ శ్రీ ఇస్మాయిల్, టౌన్ పీఎస్ ఎస్ఐ సుధాకర్ రెడ్డి, సురేష్ మరియు ట్రాఫిక్ పోలీసు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. వారు ర్యాలీని విజయవంతం చేయడంలో ముఖ్య పాత్ర పోషించారు.
ఈ అవగాహన కార్యక్రమం ప్రజలకు చైతన్యం కలిగించడంలో విజయవంతమైంది, రోడ్లపై భద్రతకు సంబంధించిన ముఖ్యమైన సందేశాన్ని అందించింది.

# జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2025. అవగాహన కార్యక్రమం.




**నంద్యాల, జనవరి 25, రిపబ్లిక్ న్యూస్ :** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2025 లో భాగంగా నంద్యాల పట్టణంలోని శాంతినికేతన్ పాఠశాలలో, పాఠశాల వాహన చోదకులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన నంద్యాల జిల్లా రవాణా శాఖ. ఈ సందర్భంగాజిల్లా రవాణా శాఖ అధికారి కుమారి ఐశ్వర్య రెడ్డి మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, రోడ్డు భద్రత నియమాలను పాటించడం పట్ల పలు సూచనలు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మోటారు వాహన తనిఖీ అధికారి శ్రీకాంత్, నంద్యాల ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా, శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సూర్యదేవర సుధాకర్ , పాఠశాల వాహన చోదకులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనది

**18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోండి**
**ఓటు హక్కును సమర్ధవంతంగా సద్వినియోగం చేసుకోండి**
**జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్**



**నంద్యాల ప్రతినిధి, జనవరి 25, రిపబ్లిక్ న్యూస్ :-** ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన ఓటు హక్కును ప్రతి ఓటరు సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి విష్ణుచరణ్ పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డిఆర్ఓ రామునాయక్, నంద్యాల, ఆత్మకూరు, డోన్ రెవెన్యూ డివిజనల్ అధికారులు విశ్వనాథ్, నాగజ్యోతి, నరసింహులు, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనదని ఓటు హక్కును ప్రతి ఒక్కరు సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన దేశంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. 1947 సంవత్సరంలో మన దేశంతో పాటు ఆఫ్రికన్, ఏషియన్ దేశాలకు కూడా స్వాతంత్రం వచ్చినప్పటికీ భారతదేశంలో ఉన్నటువంటి అతి పెద్ద ప్రజాస్వామ్యం ఏ దేశానికి లేదని ఇందుకు దేశ పౌరులను మనందరం గర్వపడాలన్నారు. ఇలాంటి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో భారత ఎన్నికల సంఘం కృషి ప్రశంసనీయమని జెసి తెలిపారు. 1950లో




భారతదేశ జనాభా 30 కోట్లు అయినప్పటికీ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో కూడా భారత ఎన్నికల సంఘం శాంతియుతంగా, సమర్థవంతంగా ఎన్నికలను నిర్వహించి ప్రజాస్వామ్యాన్ని ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టిందన్నారు. బ్యాలెట్ పత్రాలకు బదులుగా 2003-04 సంవత్సరాలలో ఈవీఎంలను ప్రవేశపెట్టి పట్టిష్టవంతంగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ ఎన్నికలను నిర్వహిస్తోందని జెసి తెలిపారు. 75 సంవత్సరాల క్రితం భారత ఎన్నికల సంఘం స్థాపించబడి తనదైన శైలిలో మెరుగులు దిద్దుకుంటూ 99 కోట్ల మంది ఓటర్లు ఉన్నప్పటికీ ప్రశాంతంగా ఎన్నికలు పూర్తి చేసి ప్రజాస్వామ్య ప్రతిష్టతకు దేశ పౌరులుగా గర్వపడాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువ ఓటర్లు ఓటర్ల జాబితాలో నమోదు కావాలని సూచించారు.అనంతరం యువ ఓటర్లకు,





సీనియర్ సిటిజనులకు ఎపిక్ కార్డులు పంపిణీ చేశారు. అంతకుముందు ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ఓటు హక్కుకు ఉన్న విలువను ఓటర్లు తెలుసుకొని ఓటు హక్కు ను వినియోగించు కోవాలని ప్రజలందరిచేత జాతీయ ఓటర్ల ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లాధికారులు, అన్ని నియోజకవర్గాల ఈఆర్వోలు, ఏఈఆర్ఓలు, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవం పలువురు కలెక్టర్లకు అవార్డులు





**విజయవాడ,జనవరి 25, రిపబ్లిక్ న్యూస్ :**
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతుల మీదుగా కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఉత్తమ ఆర్వోగా అవార్డు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు కాకినాడ ఆర్డీవో ఎస్. మల్లిబాబు, కాకినాడ అర్బన్ తహసీల్దార్ జితేంద్ర కూడా జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి అవార్డులు స్వీకరించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశకు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు-2024 లభించింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. అత్యంత పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపకల్పన, అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేందుకు నిర్వహించే వినూత్న కార్యక్రమాలు, ఓటర్లను జాగృతం చేయడం తదితర అంశాల్లో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు కలెక్టర్ లక్ష్మీశ ఈ అవార్డును అందుకున్నారు. అవార్డు అందుకున్న లక్ష్మీశను సీఎస్ విజయానంద్‌తో పాటు మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ డా. నిమ్మగడ్డ రమేష్ కుమార్, జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎ.వెంకటేశ్వరరావు, జిల్లా అధికారులు అభినందించారు.

# చీనాబ్ వంతెనపై పరుగులు పెట్టిన వందేభారత్ రైలు

## విజయవంతమైన ట్రయల్‌రన్స్



న్యూఢిల్లీ, ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెన అయిన చీనాబ్ బ్రిడ్జ్‌పై వందేభారత్ రైలు పరుగులు పెట్టింది. ఈ వంతెనపై శనివారం వందేభారత్ రైలు ఫస్ట్ ట్రయల్ రన్స్ నిర్వహించారు. ట్రయల్ రన్స్‌లో భాగంగా శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా స్టేషన్ నుంచి శ్రీనగర్ స్టేషన్ వరకూ వందే భారత్ రైలు పరుగులు పెట్టింది. కాగా, ఇప్పటికే సెమీ హైస్పీడ్ వందే భారత్ రైళ్లు దేశ వ్యాప్తంగా పలు మార్గాల్లో దూసుకెళ్తున్న విషయం తెలిసిందే. ఈ రైళ్లకు ప్రయాణికుల నుంచి ఆదరణ లభిస్తున్నది. దీంతో మరిన్ని మార్గాలకు ఈ రైళ్లను కేంద్ర విస్తరిస్తోంది. ఈ క్రమంలోనే ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్‌లో కశ్మీర్ నుంచి న్యూఢిల్లీకి అనుసంధానించే వందే భారత్ రైలును ఈ ఏడాది ప్రారంభించేందుకు కేంద్ర సిద్ధమైంది. మొత్తం 272 కిలోమీటర్ల మేర ఉధంపుర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే లింక్ ప్రాజెక్టును నిర్మించారు. ఈ లింక్ ప్రాజెక్ట్ దాదాపు పూర్తైంది. కత్రా, రిసియా మధ్య కొంత మేర పెండింగ్‌లో ఉంది. ఇది మరికొన్ని రోజుల్లోనే పూర్తి కానుంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయ్యాక రైళ్లు రియాసి జిల్లాలోని అంజి వంతెన, చీనాబ్ వంతెన ద్వారా ఉధంపూర్, జమ్ము, కాట్రా గుండా వెళతాయి. సంగల్దాన్, బనిహాల్ మీదుగా నేరుగా శ్రీనగర్, బారాముల్లా చేరుకుంటాయి. దీంతో రోడ్డు మార్గంతో పోలిస్తే ఆరు గంటలు ఆదా అవుతుంది. ప్రయాణం కూడా చాలా సులభతరం. ఇక కశ్మీర్ లోయ వరకూ సౌకర్యవంతంగా ప్రయాణాన్ని అందించేందుకు ఈ మార్గంలో నడిచే మొదటి రైలుగా వందేభారత్‌ను ఎంపిక చేశారు. ఇందులో భాగంగానే ఈ రైలుకు ప్రత్యేక ఫీచర్లు అనుసంధానించారు. కశ్మీర్ లోయలో అత్యధిక స్థాయిలో ఉష్ణోగ్రతలు ఉంటాయి. దీంతో బయట విపరీతమైన మంచు కురుస్తున్నా లోపల ఉన్న ప్రయాణికులు వెచ్చదనాన్ని ఆస్వాదించేలా ఈ రైలును రైల్వే శాఖ ప్రత్యేకంగా రూపొందించింది. తక్కువ ఉష్ణోగ్రతల కారణంగా రైల్లోని నీరు గడ్డకట్టకుండా ఉండేందుకు అధునాతన వ్యవస్థను ఉపయోగిస్తున్నారు. ఇక వందేభారత్ టికెట్ ధర విషయానికి వస్తే.. ఢిల్లీ నుంచి కశ్మీర్‌కు కేవలం రూ.1,500 నుంచి రూ.2100గా నిర్ణయించినట్లు తెలుస్తున్నది. రైలు మార్గమధ్యలో జమ్మూ, శ్రీమాతా వైష్ణోదేవి కత్రాలో స్టాప్స్ ఉండనున్నట్లు సమాచారం.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com